కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 20, జూలై 2026 16 పేజీలు

కరువు, నీటి నిర్వహణపై ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలి: మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

8వ పేజీలో...





బోనస్ వచ్చేదాకా దసరా ఆగేనా?

- సింగరేణి లో ఈసారి లాభాల లెక్కల ప్రకటనలో జాప్యంపై ప్రశ్నలు
- 35 శాతం వాటా కోసం కార్మిక సంఘాల ఒత్తిడి
- రూ.273 కోట్ల నుంచి రూ.6,394 కోట్లకు ఎగిసిన నికర లాభాలు
- గతేడాది రూ.819 కోట్ల లాభాల వాటా పంపిణీ
- పర్మినెంట్ కార్మికులకు రూ.1.95 లక్షలు.. కాంట్రాక్ట్ కార్మికులకు తొలిసారి బోనస్
- దసరా నాటికి ప్రకటనపై ఉత్కంఠత

2 లో..

గోదావరిఖని, ప్రభాతవార్త:

అవినీతి,అన్యాయాన్ని ప్రశ్నించినందుకు కక్ష సాధింపు

- చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం..
- టిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ ప్రజలకు న్యాయం



2 లో..



కోరుట్ల ప్రభాతవార్త:

టిఆర్ఎస్ అధినేత్రి, నిజామాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాన్ని ప్రశ్నించినందుకే కొంతమంది గుంట నక్కలు వాటి నుంచి బయటకు పంపించాయని టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి, మాజీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్స్ లో ఆదివారం పాంచజన్యం సభ నిర్వహించారు. ముందుగా కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు టిఆర్ఎస్ లో చేరగా వారికి కవిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేనలో రఘున్న చేరడంతో పార్టీకి బలం చేకూరిందన్నారు

ఎల్‌నినో సవాల్‌ను సమిష్టిగా ఎదుర్కొందాం.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో మంత్రుల పిలుపు...

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో రైతులు, ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వార్డు సభ్యుడి నుంచి కలెక్టర్ స్థాయి వరకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రకృతి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు.

9వ పేజీలో...



కరీంనగర్ జిల్లాను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.పంటల మార్పిడి విధానం, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహిస్తూ కరీంనగర్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

9వ పేజీలో...

బోనస్ వచ్చేదాకా దసరా ఆగేనా?

గోదావరిఖని, ప్రభాతవార్త:

....సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది దసరా, దీపావళి పండుగల సమయంలో అత్యంత చర్చనీయాంశంగా మారేది లాభాల వాటా (బోనస్) ప్రకటన. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొంది. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వివరాలను యాజమాన్యం ఇంకా అధికారికంగా ప్రకటించకపోవడంతో కార్మికుల్లో ఆసక్తి, కార్మిక సంఘాల్లో ఆందోళన పెరుగుతున్నాయి. గత ఐదేళ్లుగా సింగరేణి లాభాలు వరుసగా పెరుగుతున్న నేపథ్యంలో ఈసారి కూడా గత ఏడాదికంటే మెరుగైన బోనస్ ప్రకటించాలని కార్మికులు ఆశిస్తున్నారు.సింగరేణి ఆర్థిక ప్రగతిని పరిశీలిస్తే సంస్థ లాభాలు ఏటా గణనీయంగా పెరిగాయి. 202021లో కేవలం రూ.273 కోట్లు మాత్రమే నికర లాభాలు నమోదు చేసిన సంస్థ, 2021 22లో రూ.1,227 కోట్లు, 202223లో రూ.2,222 కోట్లు, 202324లో రూ.4,701 కోట్లు సాధించింది. 202425లో మరో రికార్డు సృష్టిస్తూ రూ.6,394 కోట్ల నికర లాభాలను నమోదు చేసింది. ఐదేళ్ల వ్యవధిలో సంస్థ లాభాలు దాదాపు 23 రెట్లు పెరగడం గమనార్హం. బొగ్గు ఉత్పత్తి పెంపు, అధిక విక్రయాలు, వ్యయ నియంత్రణ, ఉత్పాదకత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలుగా అధికారులు పేర్కొంటున్నారు.ఈ రికార్డు లాభాల నేపథ్యంలో గత ఏడాది సింగరేణి కార్మికులకు భారీ లాభాల వాటా లభించింది. సంస్థ 34 శాతం లాభాల వాటాగా రూ.819 కోట్లను పంపిణీ చేసింది. దీంతో ప్రతి శాశ్వత కార్మికుడికి సగటున రూ.1,95,610 అందింది. అంతేకాకుండా చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 చొప్పున బోనస్ ప్రకటించడం విశేషం. పండుగల సందర్భంగా అదనపు ప్రోత్సాహకాలు కూడా ఇవ్వడంతో కార్మికులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం కలిగింది.అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల లెక్కలను యాజమాన్యం ఇప్పటివరకు వెల్లడించలేదు. దీంతో సంస్థ లాభాలు ఎంత వచ్చాయి? గత ఏడాది స్థాయిని దాటాయా? అనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. సాధారణంగా దసరా పండుగకు ముందు లాభాల వాటా ప్రకటించే సంప్రదాయం ఉన్నందున ఈసారి కూడా అదే తరహాలో ప్రకటన ఉంటుందని కార్మికులు ఆశాభావంతో ఉన్నారు.ఇదే సమయంలో టీఎస్‌యూఎస్, టీబీజీకేఎస్ సహా పలు కార్మిక సంఘాలు ఈసారి లాభాల వాటాను 34 శాతం నుంచి 35 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. సంస్థ సాధిస్తున్న లాభాల్లో కార్మికుల కష్టమే ప్రధాన కారణమని, అందువల్ల వారికి మరింత న్యాయమైన వాటా ఇవ్వాలని కోరుతున్నాయి.మరోవైపు, మొత్తం నికర లాభాల్లో భారీ మొత్తాన్ని కొత్త గనుల అభివృద్ధి, యంత్రాల కొనుగోలు, విస్తరణ ప్రాజెక్టుల కోసం ముందుగానే కేటాయించి, మిగిలిన లాభంపైనే బోనస్ లెక్కిస్తున్నారని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ విధానం వల్ల కార్మికులకు రావాల్సిన లాభాల వాటా గణనీయంగా తగ్గిపోతోందని అవి పేర్కొంటున్నాయి. మొత్తం నికర లాభాల ఆధారంగా వాటా నిర్ణయిస్తే ఒక్కో కార్మికుడికి మరింత ఎక్కువ మొత్తం లభిస్తుందని వాదిస్తున్నాయి.అయితే సంస్థ మాత్రం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, భూగర్భ గనుల ఆధునికీకరణ, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, బొగ్గు ఉత్పత్తి విస్తరణకు భారీ పెట్టుబడులు అవసరమని చెబుతోంది. అభివృద్ధి, కార్మిక సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా కొనసాగించేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని యాజమాన్యం గతంలో స్పష్టం చేసింది.దసరా సమీపిస్తున్న నేపథ్యంలో సింగరేణి లాభాల లెక్కలు, బోనస్ శాతం, కార్మికులకు అందనున్న లాభాల వాటాపై రాష్ట్రవ్యాప్తంగా సింగరేణి కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి కూడా గత ఏడాదిలాగే భారీ బోనస్ ప్రకటిస్తారా? లేక కార్మిక సంఘాల డిమాండ్ మేరకు 35 శాతం లాభాల వాటా అమలు చేస్తారా? అన్నది త్వరలో తేలనుంది.



రైతు బీమా రూ.5 లక్షలు అందజేసిన.. మద్దికుంట సర్పంచ్ శ్రీధర్ గౌడ్.

మానకొండూర్ ప్రభాతవార్త :

మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన బొంగుని సంపత్ గౌడ్ అనే రైతు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా పథకం ద్వారా మంజూరు చేసిన రూ. ఐదు లక్షల రూపాయలను మృతుడి భార్య కవితకు గ్రామ సర్పంచ్, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా పథకం ద్వారా మృతుల కుటుంబాలకు రూ. ఐదు లక్షలు అందజేస్తూ వారికీ అండగా నిలుస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం..

మానకొండూర్,ప్రభాతవార్త :

మండలంలోని శంషాబాద్ గ్రామంలో కరీంనగర్ వారి సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మెరుగు కళావతి సంపత్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన శిబిరంలో గ్రామ ప్రజలకు వివిధ రోగాలకు వైద్య పరీక్ష నిర్వహి ంచి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అవినీతి, అన్యాయాన్ని ప్రశ్నించినందుకు కక్ష సాధింపు

గుంటనక్కలు నన్ను బీఆర్ఎస్ నుంచి బయటకు చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తాం...

టిఆర్ఎస్ పార్టీ తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం

కోరుట్ల ప్రభాతవార్త:

టిఆర్ఎస్ అధినేత్రి, నిజామాబాద్ మాజీ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాన్ని ప్రశ్నించినందుకే కొంతమంది గుంట నక్కలు వాటి నుంచి బయటకు పంపించాయని టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి, మాజీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్స్ లో ఆదివారం పాంచజన్యం సభ నిర్వహించారు. ముందుగా కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు టిఆర్ఎస్ లో చేరగా వారికి కవిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేనలో రఘున్న చేరడంతో పార్టీకి బలం చేకూరిందన్నారు. రాష్ట్రములో ఇన్ని పార్టీ ఉన్న ప్రజలకు ఒరిగింది లేదని, తెలంగాణలో ఉన్న పార్టీలు సక్కగ ఉంటే కొత్త పార్టీ ఎందుకు పెడతానన్నారు.రాష్ట్రంలో ప్రజలకు కావాల్సిన అంశాలపై మేధావులతో చర్చించి పాంచజన్య పేరుతో5 కార్యక్రమాలు ఎంచుకున్నానని,ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామజిక తెలంగాణ వంటి వాటితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రజలందరికీ ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య అందిస్తూ వారి ఫీజులను తామే చెల్లిస్తామన్నారు. ప్రజలకు చేసేదే చెప్తాం.. చెప్పిందే చేస్తామని మాట తప్పేది లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు అవినీతి సొమ్ము తినడం బంద్ చేస్తే ఉచిత విద్య, వైద్యం ఇవ్వచ్చని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. రాష్ట్రంలో యువత తమ కాళ్లపై నిలవడానికి రూ. 2లక్షల నుండి 2కోట్ల వరకు ఆర్థిక సహకారం అందిస్తామని, దీనికి ప్రభుత్వమే గ్యారంటీ ఉంటదన్నారు. రైతుని రాజు చేస్తానన్న ప్రభుత్వాలు ఇప్పుడు రైతులను మోసం చేస్తూ వారి ఓట్లను వేయించుకుంటూ పబ్బం గడుపుతున్నారన్నారు. తాము అధికారంలోకి రాగానే తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్, పోలీస్ స్టేషన్ వంటి కార్యాలయాల్లో రైతులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలోని ఎంతోమందికి పెన్షన్లు అందడం లేవని పెన్షన్ల పేరా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బిసిల పట్ల చిత్తశుద్ధి లేదని, బీసీ ఎస్సీ ఎస్టీ లకు ప్రభుత్వం కేటాయించే ఫండ్ లను, ఎవరి ఫండ్ వారికే ఇవ్వాలన్నారు. రాష్ట్ర కేబినెట్లో లంబాడి మినిస్టర్ ఇవ్వాలేదని, తాము అధికారంలోకి రాగానే సపరేట్ వింగులు ఏర్పాటు చేసి న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజలకుఉప్పు, పప్పు, వస్తువుల ధరలు ఎక్కువైనా జీతాలు పెరడగం లేదని, ఉపాధి పెంచి వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు అందించాలని, ఫ్రీ బస్ కారణంగా బస్సును మహిళల వద్ద ఆపడం లేదని, దివ్యాంగ మహిళలకు తిప్పలు తప్పడం లేదన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక బస్సులు పెట్టాలని, దివ్యాంగులకు న్యాయం జరగాలన్నారు.తెలంగాణలో వర్షపాతం తక్కువగా ఉందని, 40 శాతం మాత్రమే నమోదువుతుందని వాతావరణ శాఖ ప్రభుత్వానికి 6, 7 నెలల క్రితమే చెప్పినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ మాత్రం ఏర్పాట్లు చేయలేదన్నారు. ఉత్తర తెలంగాణలో గోదావరి నది మీద 57 రిజర్వాయర్లు ఉన్నాయని, ఈ రిజర్వాయర్లలో 418 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే కెపాసిటీ ఉందని, కానీ రేవంత్ సర్కారు నిర్లక్ష్యం కారణంగా 418 టీఎంసీలు ఉండాల్సిన చోట కేవలం 93 టీఎంసీలు మాత్రమే ఉన్నాయన్నారు. ఫలితంగా రైతులకు నీరు, ప్రజలకు తాగడానికి కూడా నీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వరద కాలువల్లో నీరు లేకపోవడంతో పెగడపల్లిలో పదిహేను, పదహారు వందల ఎకరాలు పడావ్ పడే పరిస్థితి ఏర్పడిందని, గూడెం లిఫ్టుకి చిన్నచిన్న రిపేర్లు కూడా చేయడంలేదన్నారు. కోరుట్ల మండలంలో 1000 ఎకరాలు.. మెట్

పల్లి మండలంలో 1500 ఎకరాలు ఎండిపోతున్నాయని, కాళేశ్వరంలో ప్యాకేజీ 22 లేక ఇబ్రహీంపట్నంలో 7500 ఎకరాలు సాగులోకి రాలేదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని సాకు చెప్తూ రేవంత్ నీళ్ల ఇవ్వనంటున్నడని, కానీ రైతులందరికీ మేడిగడ్డ బ్యారేజీతో సంబంధం లేకుండా రైతులందరికీ నీళ్ల ఇవ్వచ్చన్నారు. అన్నారం, సుందిళ్ల నుంచి నీళ్లను తీసుకొచ్చి ఎల్లంపల్లిలో నీళ్ల పోస్తే ఎస్సారెస్పీ, వరద కాలువలు,మల్లన్నసాగర్ నిండుతాయని, వీటన్నింటితో రైతులకు నీళ్ల ఇవ్వొచ్చన్నారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ ఈ మాటలేవీ మాట్లాడడం లేదు. టీఆర్ఎస్‌ను ఆదరించాలని వేడుకుంటున్నానని,ప్రజల కోసం కొట్లాడతానని, ప్రజల పక్షాల నిలబడతానన్నారు. మీ దయ ఉంటే కచ్చితంగా అధికారంలోకి వస్తానని, హామీ ఇచ్చినవన్నీ చేసి చూపిస్తానన్నారు.కోరుట్ల, మెట్‌పల్లి ప్రజలంతా రఘున్నకు అండగా నిలిచి ఆయనకు ఓటేసి గెలిపించాలని, డాక్టర్ రఘున్నను అసెంబ్లీకి పంపించడం ఖాయమన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమవడానికే టిఆర్ఎస్ పార్టీలో చేరానుడాక్టర్ రఘు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావడానికి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని డాక్టర్ రఘు అన్నారు. కోరుట్ల ఏర్పాటుచేసిన పాంచజన్య సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల తీరుతో ప్రజలు తీవ్రంగా ఆవేదనలో ఉన్నారన్నారు. కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన టిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తే తెలంగాణను సస్యశ్యామలం చేస్తామన్నారు. మాజీ ఎంపీ కవితకు మహిళంటే కవితకు ఇష్టమని, వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వాలతో పోరాటం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీనిలదీతతోనే పార్టీలో నుండి సస్పెండ్ చేశారని, ఇంట్లో ఉండలేకనే ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తెలంగాణ పునర్నిర్మాణం కోసం టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోరుట్ల నియోజకవర్గం లో కుటుంబ పాలన సాగుతుందని, గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్యే సంజయ్ తో కోరుట్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గత ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు 100 రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీని గెలిపిస్తానని లేకపోతే అదే షుగర్ ఫ్యాక్టరీకి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలను మోసం చేశారన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున యువత బయట దేశాలకు పని నిమిత్తం వలస పోతున్నారని, ఈ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం ద్వారా చాలామంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గెలుపు కోసం కల్వకుంట్ల కవిత ఎంతగానో పనిచేశారని కానీ తాను ఎంపీగా పోటీ చేసిన సమయంలో నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో గల అప్పటి ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆమెను మోసం చేసి ఎంపీగా ఓడగోట్టారని విమర్శించారు. అనంతరం కోరుట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు టిఆర్ఎస్ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



సమన్వయంతో పనిచేసి ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

ఆటో జేఏసీ నూతన జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సమన్వయంతో పనిచేసి ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం అని ఆటో జేఏసీ జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ వేదికగా ఆదివారం జిల్లా కేంద్రంలో ఆటో కార్మికుల అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం, రాబోయే రోజుల్లో చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. సమావేశం ముగిసిన తర్వాత జిల్లా జేఏసీని మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో నూతన అడహాక్ కమిటీ నియామకాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లా కన్వీనర్ గా ఎనగందుల నాంపల్లి, జిల్లా కోకన్వీనర్ గా ఎస్కే జబ్బర్, రామగుండం నియోజకవర్గ కన్వీనర్ గా ఎండి గౌస్, రామగుండం నియోజకవర్గ కో కన్వీనర్ గా మడిపెద్ద రమేష్, మంథని నియోజకవర్గ కన్వీనర్ గా మట్ట నరసయ్య, పెద్దపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా యాదగిరి శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆటో జేఏసీ జిల్లా కన్వీనర్ ఎనగందుల నాంపల్లి మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేసి కార్మికుల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ ఆటో కార్మికుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి జనగామ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐబి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు, కరీంనగర్ జిల్లా ఇంచార్జి మద్దేల రాజేందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కట్ట రామ్‌కుమార్, నాయకులు నాగేశ్వరరావు, కాసిపేట రాజయ్య పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ఆటో కార్మికులు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో
పోచమ్మ బోనాలు

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో మండల స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వర్ణకారులందరూ కుటుంబ సమేతంగా పోచమ్మ తల్లి బోనాలు నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ పాల్గొని పోచమ్మ బోనం ఎత్తుకున్నారు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం దగ్గరలో ఉన్న మధనం పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటిసారి గా పోచమ్మ తల్లికి బోనాలు చెల్లించుకుంటున్నామన్నారు మల్లికార్జున స్వామి దయవల్ల , పోచమ్మ తల్లి కరుణతో గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసే



పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చారి, కోశాధికారి నరసింహ చారి, గోపాల్ చారి, వెంకటాచారి, కృష్ణమాచారి, సతీష్, శ్రీరాముల శ్రీనివాస్, వరుణ్ , సత్యనారాయణ,సువర్ణ, రవళి, లక్ష్మి, రమ,హరిణి, చైతన్య, వైష్ణవి, తార, శిరీష, వసంత తదితరులు పాల్గొన్నారు

జగిత్యాలలో
ఘనంగా బోనాల పండుగ

మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో
ఆదివారం ప్రత్యేక పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆషాడమాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలో బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహిళలు బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిట్ల రవీందర్ పలువురు నాయకులతో కలిసి పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పసుపు, కుంకుమ, బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల నృత్యాలతో ఆలయ ప్రాంగణం జాతర శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా భక్తులు "పోచమ్మ తల్లీ కరుణించాలి... అందరినీ ఆదుకోవాలి" అంటూ మొక్కులు సమర్పించారు.ఈ సందర్భంగా చిట్ల రవీందర్ మాట్లాడుతూ ప్రజలకు సుఖసంతోషాలు, పంటలు బాగా పండాలని, ఊరికి ఆపదలు రాకుండా కాపాడాలని అమ్మవారిని ప్రార్థించామని తెలిపారు.కార్యక్రమం విజయవంతం చేయడంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు, జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు,ఆలయ కమిటీ సభ్యులు కృషి చేశారు.

ఓమ్ని వ్యాన్ డీ

-వ్యక్తికి తీవ్ర గాయాలు



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము పోతిరెడ్డి పల్లి గ్రామములో ఆదివారం అదే గ్రామానికి చెందిన గోపాల్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి వనం నుండి ద్విచక్రవాహనం ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున ఓమ్ని వ్యాన్ డీ కొట్టడంతో తీవ్రగాయల పాలైన బాధితు న్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

రహదారి ప్రమాదంలో
ప్రైవేట్ డ్రైవర్ మృతి

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంమండలం సెంటినరీకాలనీ తెలంగాణ చౌరస్తాలో జరిగిన రహదారి ప్రమాదంలో కల్వచర్ల గ్రామానికి చెందిన మైలగాని కిరణ్ (32) అనే ప్రైవేట్ డ్రైవర్ ఆదివారం మృతి చెందాడు. మంథనిపెద్దపల్లి ప్రధాన రహదారి సెంటినరీకాలనీ తెలంగాణ చౌరస్తాలో ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కిరణ్ ద్విచక్ర వాహనంతో ఢీకొనడంతో అదుపుతప్పి కింద పడ్డాడు ఈ ఘటనలో కిరణ్ తల కు బలంగా తగలడంతో తీవ్ర రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితిలో వెళ్ళాడు. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన స్థానిక డిస్పెన్సరికి అంబులెన్స్ తరలించారు. వైద్యుల సూచన మేరకు పెద్దపల్లి ఆసుపత్రికి తరలిం చాగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కిరణ్ కు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

నేరాలు-దారుణాలు

ఆర్టీసీ బస్సులో
దొంగల చేతివాటం

మహిళ మెడలోని మూడు తులాల పూసలతాడు అపహరణ

సిరిసిల్ల అర్బన్ (ప్రభాత వార్త):



ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు పూసలతాడును గుర్తుతెలియని దుండగులు అపహరించిన ఘటన ఆదివారం సిరిసిల్ల పట్టణంలో చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని చంద్రంపేటకు చెందిన మారోజు పల్లవి బీడీలు చుడుతూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఆమె తన తల్లిగారి ఊరైన వెంకటాపూర్ వెళ్లేందుకు సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద కామారెడ్డి వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు (టీజీ 23 జెడ్ 0026) ఎక్కారు. బస్సు కొత్త బస్టాండ్ సమీపానికి చేరుకునే సరికి ఆమె మెడలో ఉండాల్సిన మూడు తులాల బంగారు పూసలతాడు అదృశ్యమైంది. బస్సులో ఉన్న ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు చాకచక్యంగా ఈ దొంగతనానికి పాల్పడినట్లు బాధితురాలు గుర్తించారు.వెంటనే ఆమె కేకలు వేయడంతో అప్రమత్తమైన సిబ్బంది బస్సును నిలిపివేశారు. బాధితురాలి సమాచారం మేరకు స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పల్లవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.బస్సులు, ఆటోల్లో రద్దీగా ఉండే సమయాల్లో ప్రయాణించే మహిళలు తమ బంగారు ఆభరణాలు, విల్లువెన వస్తువుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ వందకు సమాచారం అందించాలని కోరారు.

చోరీ కేసులో
నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త :





నగరంలోని విద్యానగర్ ప్రాంతంలో శనివారం జరిగిన చోరీ కేసులో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులను ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. విద్యానగర్ కు చెందిన అప్పల లక్షి ్మ హాస్టల్లో ఉంటున్న తన మనమరాలను చూసేందుకు శనివారం ఉదయం వెళ్ళగా ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉంది. వెంటనే అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగినట్లు గుర్తించి బాధితురాలు నుండి వివరాలు సేకరించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానితులను గురించి విచారణ చేపట్టగా నిందితులు రేకుర్తి ప్రాంతంలో ఒక లాడ్జిలో ఉండగా అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులు చొప్పదండి మండలం చాకుంటా గ్రామానికి చెందిన ఏముండ్ల మోనిక (28), జాతర కొండ మల్లేశం (30) గుర్తించారు. నిందితుల వద్ద నుండి 25 గ్రాముల బంగారు ఆభరణాలు 30 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో కీలకంగా వ్యవహరించి నిందితులని పట్టుకున్న క్రైమ్ టీం సిబ్బంది బషీర్ ఖాన్, మల్లయ్య, సాయికిరణ్, హరీష్ లను ఇన్స్పెక్టర్ అభినందించారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

గార్ల,జులై19,ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగ విప్లవ పార్టీ కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఆదివారం స్థానిక వర్తక సంఘం భవన్ లో సక్రు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల భూములను వారి అనుమతి లేకుండానే చట్ట వ్యతిరేకంగా లాక్కొని ఫార్మా కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విబిజీరాంజీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి కూలీలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించకుండా ఆ రంగాన్ని బుట్ట దాఖలు చేశారని అన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, నీట్ పేపరు లీకేజీపై 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగ్‌చుక్కును అక్రమంగా అరెస్టు చేయడం నిరంకుశత్వం అని అన్నారు.



అన్నదాతను ఎరువుల కొరత లేకుండా ఆదుకుంటామని చెప్పి గద్దెనెక్కిన పాలకులు యూరియా దొరకటం లేదని, యాప్ పేరుతోనే నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులకు యూరియా ఎకరానికి 10 కట్టలు ఇవ్వాలని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలని, మహిళలకు 2500 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, వృద్ధులకు పెన్షన్ 4000 ఇవ్వాలని బాలికలకు స్కూటర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అదానీ అంబానీలకు ఊడిగం చేస్తుందని దేశ సంపదను వారికి కట్టబెడుతుందని దేశం రైతు రాజ్యం కాదని ఇది బడా పెట్టుబడిదారుల రాజ్యమని ఆరోపించారు. ఎల్ ని నో వలన 15 రోజులుగా వర్షాలు లేవని వేసిన వరి మిర్చి మొక్కజొన్న పంటలు ఎండిపోయాయని ప్రభుత్వానికి ముందు దృష్టి లేదని, 1877లో వచ్చిన కరువు కంటే నేడు కరువు అధికంగా ఉన్నదని, ఆరుతడి పంటలు వేస్తే మధ్యలో ఎండిపోతే ప్రభుత్వం బాధ్యత వహించాలని అందుకోసం అన్ని పంటలకు పసల్ బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, ఇర్రి రవి, మట్టపల్లి వీరభద్రం, గౌని భద్రయ్య, షర్బుద్దిన్, పాక వెంకన్న, గణేష్, గౌని మల్లేష్, పాక వీరన్న, జడ ఐలమ్మ, మనోహర్, బజారయ్య, మాన్య, రాందాస్, భద్రాద్రి, నాదెళ్ల శ్రీనివాస్, పెంటయ్య, శ్రీరాములు, రమణ, సక్రు, మట్టపల్లి వెంకన్న, జవాది శ్రీను, ఎర్రగడ్డ కొండలరావు, ఇమ్మడి భద్రయ్య, సత్యవతి సుగుణ, భారతి, రాధాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నలంద కళాశాలలో రౌండ్‌టేబుల్ సమావేశం

మహబూబాబాద్

టౌన్,జులై19,ప్రభాతవార్త:

మహబూబాబాద్ లోని నలంద డిగ్రీ కళాశాలలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ మామిడాల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలని, తెలంగాణ ఆస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఏ రాజకీయ పార్టీ ఆలోచన చేసిన మరో తెలంగాణ ఉద్యమం అనివార్యమన్నారు. హైదరాబాద్‌ను దేశానికి రెండవ రాజధానిగా చేయాలనే డాక్టర్ అంబేద్కర్ గారి నాటి ఆలోచనలకు నేటి పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు. రాజకీయ



స్వలాభంకోసం హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం గా చేస్తే తెలంగాణ తలలేని మొండెంగా మారుతుందని అన్నారు. తెలంగాణపై ఇంకనూ సాంస్కృతిక దాడి జరుగుతూనే ఉందన్నారు. తెలంగాణకు 60శాతం ఆదాయంను సమకూరుస్తున్న హైదరాబాద్ యుటిగా మారితే తెలంగాణ అభివృద్ధి జరగదని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం ఫలితాలను ఇంకా పొందలేక పోతున్నామని, హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతమైతే అన్ని రకాలుగా నష్టపోతామని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జెఏసి నాయకులు డాక్టర్ డోలి సత్యనారాయణ,మార్నేని వెంకన్న, మైస శ్రీనివాసులు, కంచ వెంకన్న, అలకుంట్ల సాయిలు, జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,కవిత, సామ మల్లారెడ్డి, చుంచు శ్రీశైలం, బాలప్టి రమేష్, విష్ణు వర్ధన్ రెడ్డి, రాచకొండ ఉపేందర్, సోమరాపు ఐలయ్య, కోమిరే సాకి, పట్టాభి లక్ష్మయ్య, బోనగిరి మధు, చిత్తారి సోమన్న, బోడ లక్ష్మణ్, బందు నారాయణ, యాదగిరి, షేక్ జానీ, సోమ విష్ణు వర్ధన్, హలవత్ లింగ్యా, సామ పాపయ్య, బట్టు చైతన్య, నలమాస సాయి తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌కు భవన నిర్మాణ కార్మికులు భారీగా తరలిరావాలి

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి

సమ్మెట రాజమోళి పిలుపు

మరిపెడ,జూలై 19,(ప్రభాతవార్త):

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "చలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమోళి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ముందుగా మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక విశ్రాంతి భవన్‌లో భవన నిర్మాణ యూనియన్ మండల అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించిన



సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమ్మెట రాజమోళి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు కోటి మంది భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోసం కష్టపడుతున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని, సెస్ నిధులను పూర్తిగా కార్మికుల సంక్షేమానికే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. 2009 నుంచి రెన్యువల్ కాకుండా పెండింగ్‌లో ఉన్న 13 లక్షలకు పైగా లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని, లేబర్ కార్డు కలిగిన కార్మికుడు ఏ రాష్ట్రంలో మరణించినా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, వలస కార్మికుల పేర్లను నమోదు చేసి వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు, హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి భవన నిర్మాణ కార్మికుడు భాగస్వామి కావాలని, సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సమ్మెట రాజమోళి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి దుండి వీరన్న, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య, సురబోయిన బిక్షం, శంకర్, వెంకన్న, బిక్కు యాదగిరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

శృంగేరి పీఠం

ప్రమాణ పత్రం పొందిన పోలోజు

చొప్పదండి,ప్రభాతవార్త:



దక్షిణామ్నాయ శృంగేరి శ్రీ శారదా పీఠం శృంగేరి లో జరిగిన ప్రవచనకార శిక్షణ శిబిరంలో పాల్గొని భగవద్గీత , రామాయణం, వేదాంతం, సనాతన ధర్మ పరిరక్షణ అభ్యాస ప్రక్రియ పూర్తి చేసుకొని జగద్గురువులు శ్రీ విదుశేఖర భారతి సన్నిధానం వారిచే ప్రమాణపత్రం పొందిన చొప్పదండి పట్టణంలో గల శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయప్రధానార్చకులు పోలోజు చరణాచార్యులు.

విద్యార్థులకు మోటివేషన్ క్లాస్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో కల్లూరు లో గల కస్తూర్బా బాలికల పాఠశాల, కాలేజి లో లయన్ పోతని ప్రవీణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారిచే విద్యా విషయాలపై స్కిల్ డెవలప్మెంట్ ప్రేరణాత్మక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లయన్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ గుంటుక మహేష్, కార్యదర్శి లయన్ బెజ్జంకి శ్రీనివాస్ రావు, కోశాధికారి లయన్ పొలాస రవీందర్, లయన్ ఏలేటి లక్ష్మారెడ్డి, లయన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కారు కొనుగోలు వివాదంఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

మేడిపల్లి, ప్రభాతవార్త :



కారు కొనుగోలు లావాదేవీలకు సంబంధించిన వివాదంలో ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి ఎస్ఐ మాడ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా కడెం మండలానికి చెందిన శ్యాంసుందర్ ఎస్సీ మాదిగ శుక్రవారం మధ్యాహ్నం తన కారులో జగిత్యాల వైపు వెళ్తుండగా మండల శివారులోని ఎస్ఆర్ఎస్పీ కాలువ సమీపంలోని జాతీయ రహదారి-63పై కోరుట్లకు చెందిన కారు కన్సల్టెన్సీ భాగస్వాములు అఫ్రఫ్ ఖాన్, షేక్ అహ్మద్ తమ కారుతో అడ్డగించి దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు. బాధితుడు, నిందితుల మధ్య కారు కొనుగోలు లావాదేవీలకు సంబంధించి గత రెండేళ్లుగా వివాదాలు కొనసాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందని ఎస్ఐ పేర్కొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్

ఈనెల 26న హైదరాబాద్‌లో రిజర్వేషన్ డే

కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం అని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ తగరం శంకర్ లాల్ స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ తగరం శంకర్ లాల్ మాట్లాడుతూ 1902 లోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఛత్రపతి సాహు మహారాజ్ 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. ప్రస్తుతం పాలకులు 85 శాతం పైగా ఉన్న బహుజన వర్గాలకు రిజర్వేషన్లు సరిగా అందకుండా చేస్తూ దేశ సంపదకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. మహాత్మ జ్యోతిరావు ఫూలే, ఛత్రపతి సాహు మహారాజ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ఉద్యమానికి మద్దతుగా నిలవాలన్నారు. ఈనెల 26న హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించే రిజర్వేషన్ డే సదస్సుకు బహుజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సుకు



ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక, బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది డాక్టర్ కదిరి కృష్ణ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నల్లవెల్లి శంకర్ బీసీ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, నోమూరి శ్రీధర్ బీసీ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, నూనె కుమార్ మాజీ సర్పంచ్ కేసనపల్లి, ఆసం తిరుపతి సీనియర్ బహుజన నాయకులు, కట్కూరి సందీప్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం నాయకులు, గద్దల శంకర్ దళిత బంధు క్రమశిక్షణ సంఘం రాష్ట్ర నాయకులు, సంకెనపల్లి లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ, బి. లక్ష్మణ్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, లింగంపల్లి శంకర్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాగమల్ల మధుకర్, దొడ్ల రమేష్, కోల శ్రీనివాస్, కొంకటి లింగమూర్తి సామాజిక ఉద్యమకారులు పాల్గొన్నారు. అనంతరం ఈ నెల 26 న హైదరాబాదులో జరిగే ఈ కార్యక్రమ కరపత్రాన్ని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉషకు బహుజన నాయకులు అందజేశారు.

పలు కుటుంబాల పరామర్శ

కష్టాల్లో ఉన్న వారికి నేను ఉన్నాను అంటూ ధైర్యం చెప్తున్న

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురు పార్టీ కార్యకర్తలు, ప్రజల కుటుంబాలను మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి, యువజన నాయకుడు తాటిపర్తి సి.కె. రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలంలోని



నరసింహులపల్లె, కొల్వాయి, రేకులపల్లె గ్రామాలకు చెందిన తరుణ్ యాదవ్, రమేష్, దుబ్బయ్య ఇటీవల వివిధ కారణాలతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న జీవన్ రెడ్డి, సి.కె. రెడ్డిలు ఆయా గ్రామాల్లోని వారి నివాసాలకు వెళ్లి మృతుల భౌతిక కాయాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాసర్తి రమేష్, కొలుముల రమణ, ముక్క శంకర్, సుభాష్, జితేందర్, రాంచంద్రం, మేర అశోక్, మల్లేష్, శ్రీను, మల్లారెడ్డి, లక్ష్మణ్ రావు, వీరేష్, ప్రవీణ్, భూంరావు, మొండయ్యలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

34వ డివిజన్‌లో వైభవంగా ఆషాడ బోనాలు

పోచమ్మ తల్లిని దర్శించుకున్న

మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

నస్పూర్, జూలై 19, ప్రభాతవార్త



మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్‌లో ఆషాడ బోనాల జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖను స్థానిక డివిజన్ ప్రజలు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్థానిక కాలనీల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్, స్థానిక కార్పొరేటర్ అగ్గు సాగర్, 36వ డివిజన్ కార్పొరేటర్ అగల్ డ్యూటీ రాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నీట్ టాపర్లను శాలువాతో సన్మానించిన

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బీర్‌పూర్ ప్రభాత వార్త



నీట్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీర్ పూర్ మండలానికి చెందిన విద్యార్థులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. బీర్ పూర్ గ్రామానికి చెందిన మామిడి పెల్లి రిశ్వంత్, నర్సింలపల్లె గ్రామానికి చెందిన కొత్తవెల్లి జాహ్నవి నీట్ పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం గ్రామీణ విద్యార్థులకు ఆదర్శం: ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఈ విజయం విద్యార్థుల నిరంతర కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి నిదర్శనమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా క్రమశిక్షణతో కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అనడానికి ఈ ఫలితాలే ఆదర్శమని పేర్కొన్నారు. వైద్య విద్య ద్వారా సమాజానికి, పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు తమ కుటుంబానికి, జగిత్యాల జిల్లాకు మరియు తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, బీర్ పూర్ సర్పంచ్ ఎలమట్ల హరీష్, నర్సింల పల్లె సర్పంచ్ సృజన సుషిన్, మారుతి, శ్రీనివాస్, తోట శ్రీనివాస్, రాజకుమార్, శేఖర్, రాంచేంద్రం, లక్ష్మణ్, తిరుపతి, సతీష్, సురేందర్ తదితర సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

పోరండ్ల లో పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యం లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అందరూ తలంటూ స్నానం చేసి నూతన వస్త్రాలు దరించి ఇంటికో బోనం తయారు చేసి నెత్తిన పెట్టుకొని డప్పు చప్పుళ్ళు, డీజే పాటలు, శివ సత్తుల పూనకాలతో నృత్యాలు చేస్తూ పోచమ్మ ఆలయానికి వెళ్లి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి బెల్లం శాఖం, నైవేద్యం సమర్పించి గొడ్డు గోదా వర్షాలు బాగా కురువాలని, కోరిన కోర్కెలు తీరాలని తల్లీ అందరిని చల్లంగా చూడు అని మొక్కులు సమర్పించారు. కార్యక్రమం లో మహిళలు రెడ్డి సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

రోడ్లపై కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లకు ప్రవేశం లేదు

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:

రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, కేజ్ వీల్స్ అమర్చుకుని ప్రజా రహదారులపై ప్రయాణిస్తే అట్టి ట్రాక్టర్లను గుర్తించి వాహనాలను సీజ్ చేయడంతో పాటు పదివేల జరిమానా విధిస్తామని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ హెచ్చరించారు.

కిట్స్‌వరంగల్‌కు కొత్త బిటెక్ ప్రోగ్రామ్‌ల మంజూరు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 19 ప్రభాతవార్త :

వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్(కిట్స్ డబ్ల్యు), 2026-27 విద్యాసంవత్సరానికి గాను రెండు కొత్త బి.టెక్.ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి మాట్లాడుతూ ఇన్‌స్టిట్యూట్‌కు బి.టెక్. సిఎస్‌సి-సిఎస్ఇ(సైబర్ సెక్యూరిటీ), బి.టెక్. ఇసివి-ఇసిఇ(విఎల్ఎస్ఐడిజైన్‌టెక్నాలజీ) కోర్సులతో పాటు బి.టెక్.కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్)లో అదనపు సెక్షన్ మంజూరయ్యాయని తెలిపారు.కొత్త బి.టెక్ ప్రోగ్రామ్‌లకు న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా కౌన్సిల్‌ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపాయని, దీనివల్ల 2026-27 విద్యాసంవత్సరం నుండి ఈకోర్సులను ప్రారంభించే అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే కిట్స్‌డబ్ల్యు అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ)డిజిటల్ సాంకేతికతల యుగంలో సైబర్ సెక్యూరిటీ (సీఎస్‌సి), వీఎల్ఎస్ఐ (ఇసివి) డేటాసైన్స్ (సీఎస్‌డి) వంటి రంగాలు అత్యంత ఆదరణ పొందుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ సాంకేతికరంగంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా, ఈ నూతన రంగాలు అద్భుతమైన కెరీర్ అవకాశాలను మెరుగైన ఉపాధిఅవకాశాలను కల్పిస్తాయని ఆయన నొక్కిచెప్పారు. భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సాంకేతిక విద్యను అందించడంలోనూ, అత్యాధునిక సాంకేతికరంగాలలో విజయవంతమైన కెరీర్‌కోసం విద్యార్థులను సిద్ధంచేయడంలోనూ కిట్స్‌డబ్ల్యుకు ఉన్న నిబద్ధతను ఈ సిఎస్‌సి, ఇసివి సిఎస్‌డి బి.టెక్ ప్రోగ్రామ్‌ల ప్రవేశపెట్టడం ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా రాజ్యసభ ఫార్మర్ ఎంపీ,కిట్స్‌డబ్ల్యూ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కిట్స్‌వరంగల్ యాజమాన్య సభ్యులు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, సీఎస్ఇ ఇసిఇ (విఎల్ఎస్ఐ) విభాగాలను కొత్తకోర్సులను ప్రవేశపెట్టినందుకు గాను అధ్యాపక బృందాన్ని అభినందించారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

గార్ల, జులై19, ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగ విప్లవ పార్టీ కార్యకర్తలు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఆదివారం స్థానిక వర్తక సంఘం భవన్ లో సక్రు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతుల భూములను వారి అనుమతి లేకుండానే చట్ట వ్యతిరేకంగా లాక్కొని ఫార్మా కంపెనీలకు బడా పెట్టుబడిదారులకు దారా దత్తం చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిబిజీరాంజీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి కూలీలను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించకుండా ఆ రంగాన్ని బుట్ట దాఖలు చేశారని అన్నారు.

ఘనంగా అమ్మవారికి ఆషాడ బోనాలు

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ, గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అ లంకరణలు నిర్వహించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా.. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అనంతరం



భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ మహోత్సవంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అమ్మవారికి రూ.25,000/ విరాళం ప్రకటించారు.అనంతరం సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధి కోసం ఆలయం నిర్మాణం మొదలు నుండి చిట్టీ కి ప్రతీ నెల 10,000 రూపాయలు నిరాటంకం గా కట్టుతున్నానని,ఆలయ పూజారి వేతనం కోసం ఎంతో కృషి చేసినాను,లక్ష ల డబ్బులు, బంగారం జమ ఉన్నప్పటికీ శాశ్వత సభ్యులు అని మెమెంటో పంపిణీ కార్యక్రమం గురించి ఆలయ కమిటీ వారు నాకు కనీస సమాచారం అందించలేరు అని వాపోయారు.అలాగే రుద్ర రామ్ ప్రసాద్ 5000/ విరాళం తో పాటు మరికొందరు భక్తులు కలిసి ఒక లక్ష రూపాయలు కే. డీ. సీ. సీ బ్యాంకు లో డిపాజిట్ చేసారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,కైరా రామ గౌడ్,గోపిడి శ్రీనివాస్ రెడ్డి,క్యాతం లక్ష్మా రెడ్డి,వార్డు సభ్యులు అల్లె లత చంద్రయ్య,శనిగరాపు లావణ్య,సామజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, మరిపెల్లి మల్లయ్య, తోట రవీందర్ గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవిత పర్యటన

తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించిన కవిత

కవిత కు భారీ ర్యాలీతో ఘన స్వాగతం



మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త: కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణంలో ఆదివారం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని డాక్టర్ రఘు నివాసం వద్ద తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను డాక్టర్ రఘుతో కలిసి



కవిత ఆవిష్కరించారు. అంతకు ముందు గండి హనుమాన్ నుండి భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులతో ర్యాలీగా మెట్‌పల్లికి చేరుకున్న కల్వకుంట్ల కవితకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. నినాదాలతో హోరెత్తించిన కార్యకర్తలు పూలమాలలు వేసి ఆమెకు ఆత్మీయంగా స్వాగతం తెలిపారు. అనంతరం తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించిన కవిత, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ పనిచేస్తుందని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కవిత పర్యటనతో మెట్‌పల్లి పట్టణంలో రాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

పాల్గొన్న టిఆర్ఎస్ చీఫ్ కవిత

మెట్‌పల్లి, ప్రభాత వార్త: మెట్‌పల్లి మండలంలోని బండలింగాపూర్ లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరై విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణల నడుమ శ్రీ ఆంజనేయ స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. విగ్రహాన్ని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. రఘు, డా. హేమ రెడ్డి, శ్రీ ప్రణవ్ దానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, యువత, శ్రేయోభిలాషులు, హనుమాన్ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



హుజూరాబాద్ నుంచి అరుణాచలానికి టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీ

జమ్మికుంట,హుజూరాబాద్, ప్రభాత వార్త: రాబోయే గురు పౌర్ణమిని పురస్కరించుకుని, ఆధ్యాత్మిక యాత్రలు చేసే భక్తుల కోసం టీజీఎస్ఆర్టీసీ హుజూరాబాద్ విభాగం ఒక ప్రత్యేక టూర్ ప్యాకేజీని ప్రకటించింది. హుజూరాబాద్ నుండి ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలైన కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, జోగులాంబ క్షేత్రాలను సందర్శించేలా ఈ యాత్రను రూపొందించారు. ఈ ఆధ్యాత్మిక యాత్ర కోసం సంస్థ సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసిందని డిపో మేనేజర్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ... ఈ బస్సు జూలై 27, 2026 (సోమవారం) మధ్యాహ్నం 2 గంటలకు హుజూరాబాద్ నుండి బయలుదేరుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించి పెద్దలకు రూ. 4,600, పిల్లలకు రూ. 3,500 టికెట్ ధరగా నిర్ణయించామని, అయితే ప్రయాణంలో అయ్యే భోజన, వసతి ఖర్చులను ప్రయాణికులే సొంతంగా భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ టూర్ ప్యాకేజీకి సంబంధించిన ఓపిఆర్ఎస్ నంబర్ 95521గా కేటాయించారు. ఆసక్తి గల భక్తులు మరిన్ని వివరాల కోసం లేదా బుకింగ్ కోసం 9959225924, 7382847269, 9866117385, 9247159535 అనే ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. "సురక్షిత ప్రయాణం సంతోషకరమైన యాత్ర" అందించడమే తమ సంస్థ బాధ్యత అని వారు పేర్కొన్నారు.



మెట్‌పల్లి వార్త



పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు సన్మానం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి లో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఆదివారం హైదరాబాద్ ఎల్బీనగర్ కొత్తపేట బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో గురుకుల రాష్ట్ర నాయకులు మెరిట్ విద్యార్థులకు సన్మానం చేసే అవకాశం కల్పించారు. అందులో భాగంగా పట్టణానికి చెందిన గుర్మాత్తుల సురేందర్ కు నల్గొండ విద్యార్థిని దివ్య శ్రీ కి 545 మార్కులు సాధించిన సందర్భంగా వారితో పాటు వారి కుటుంబ సభ్యులను సన్మానం చేసే అవకాశం కల్పించారు. అనంతరం సురేందర్ మాట్లాడుతూ... ఈ ప్రపంచంలో గొప్ప ఆస్తి ఉందంటే అది చదువు ఒక్కటేనని చదువుతో ఎన్నో ఉన్నత శిఖరాలకు చేరవచ్చునని తెలిపారు. చదువుతో దేశాన్ని మార్చగలిగే సత్తా చదువు ఒక్కదానికే ఉందని తెలిపారు ప్రతి విద్యార్థి ఏకగ్రహతో చదివి భవిష్యత్తును తరతరాలకు అందించే విధంగా చదువుతూ ఉన్నత ఉద్యోగాలు సాధించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ మైనారిటీ అధ్యక్షుని సన్మానించిన కొమిరెడ్డి కరం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ మైనార్టీ అధ్యక్షులుగా అబ్దుల్ జాకీర్ ను నియమించినందున ఆదివారం పట్టణంలోని కొమిరెడ్డి కరం నివాసంలో పట్టణ మైనారిటీ అధ్యక్షుడు జాకీర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం కొమిరెడ్డి కరం మాట్లాడుతూ... పట్టణంలోని ప్రతి ఇంటికి సేవ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా కృషి చేయాలని జాకీర్ కు సూచించారు. జాకీర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి సీనియర్ నాయకులను కలుస్తూ కరమ్ వారి ప్రోత్సాహం, ఆశీస్సులతో ప్రజలకు సేవ చేయడంలోనూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలోనూ నేను చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేస్తాను అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్జీపూర్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త మండలంలోని వెల్జీపూర్ గ్రామంలో ఆదివారం బీజేపీ మండల కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.గ్రామాల అభివృద్ధికి కేంద్రం కేటాయిస్తున్న నిధులు, అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం పార్టీ సంస్థాగత బలోపేతం,సభ్యత్వ నమోదు,రానున్న కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శాత్రాజుపల్లి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

వేములవాడ మండలం శాత్రాజుపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్2026 ప్రత్యేక దశ ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ పి.ఎస్.ఆర్. శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలోని ఎం.పి.సి.ఎస్, ఎం.ఎస్.టి.సి.ఎస్, బి.జెడ్.సి, ఎం.జెడ్.సి, బి.కామ్ (సి.ఏ), బి.ఏ (హెచ్.ఈ.పి), బి.ఎస్సీ (ఆనర్స్) డిజైన్ అండ్ టెక్నాలజీ విభాగాల్లో మిగిలి ఉన్న ఎస్సీ కోటా సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల ఎస్సీ విద్యార్థినులు తమ అసలు ధృవీకరణ పత్రాలు, పాస్ పోర్ట్ పరిమాణ ఛాయాచిత్రాలు, రెండు జతల నకలు ప్రతులతో కళాశాలకు నేరుగా వచ్చి ప్రవేశ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. కళాశాలలో చేరిన విద్యార్థినులకు ఉచిత నాణ్యమైన ఉన్నత విద్యతో పాటు భోజనం, వసతి, ఆధునిక విద్యా సౌకర్యాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధి తరగతులు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని వివరించారు. అర్హులైన ఎస్సీ విద్యార్థినులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానాచార్యులు డాక్టర్ పి.ఎస్.ఆర్. శర్మ కోరారు.

నింగి కెగసిన సిరిసిల్ల తేజం

చేనేత నడిగడ్డ నుంచి అంతరిక్ష అంచుల్లోకి.

. విశ్వవేదికపై మారుమోగిన సిరిసిల్ల పేరు!

స్కైరూట్ చారిత్రక ప్రయోగంలో కీలక పాత్ర పోషించిన ముగ్గురు యువ ఇంజనీర్లు.. ప్రధాని మోదీ ప్రశంసల జల్లు



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో అంతరిక్ష రంగంలో సిరిసిల్ల యువ తేజాలు తళుక్కున మెరిశాయి. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుంచి శనివారం నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లిన ఖివిక్రమ్1ఖి ఆర్బిటల్ వాహకం ప్రయోగంలో సిరిసిల్లకు చెందిన ముగ్గురు యువ ఇంజనీర్లు కీలక పాత్ర పోషించారు. ఒకే కుటుంబానికి చెందిన అడుప సంతోష్ కుమార్, అడుప కిరణ్, బొమ్మదేని నాగరాజు ఈ చారిత్రక విజయంలో భాగస్వాములు కావడం సిరిసిల్ల ప్రాంత ప్రజలకు తీవ్ర గర్వకారణంగా నిలిచింది.

కొత్త చరిత్ర సృష్టించిన ప్రయోగం

హైదరాబాద్‌కు చెందిన తొలి ప్రైవేట్ అంతరిక్ష సంస్థ ఖిస్కైరూట్ ఏరోస్పేస్ఖి రూపొందించిన తొలి ఆర్బిటల్ ప్రయోగ వాహకమే ఈ విక్రమ్ 1. సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నింగిలోకి వెళ్లిన ఈ వాహకం, తమ మొదటి ప్రయత్నంలోనే ఉపగ్రహాలను దిగువ భూ కక్ష్యలో ప్రవేశపెట్టి కొత్త చరిత్ర సృష్టించింది. భారత అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో ఓ ప్రైవేటు సంస్థ సత్తా చాటడం ఓ సరికొత్త అధ్యాయం కాగా, ఈ ప్రయోగంలో ఒకే ఊరు, ఒకే కుటుంబానికి చెందిన సిరిసిల్ల యువకులు అంతర్భాగం కావడం విశేషం.

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ప్రపంచ వేదికపై తన సామర్థ్యాన్ని నిరూపించుకున్న ఈ అపూర్వ విజయగాథలో తమ ప్రాంతానికి చెందినవారు ప్రతిభా పాటవాలను చూపడం ద్వారా సిరిసిల్ల ఖ్యాతి దశదిశలా వ్యాపించింది. వీరి అద్భుత ప్రతిభను గుర్తించి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వయంగా అభినందించడం ప్రతి సిరిసిల్ల వాసికి మరింత గర్వకారణంగా నిలిచింది.

సిరిసిల్ల వార్త

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక గొప్ప సంక్షేమ పథకమని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పట్టణ అధ్యక్షుడు అందజేశారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేకూరుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర నిర్మల,, కోడం నాగభూషణం, ఎల్లయ్య, కోలకని రాజేశం, మల్లేశం,తడుక వెంకటేశం, గంగాధర్, ఎండి కలీం, అబ్బగోని లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్త లు , నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాల ప్రభుత్వంలో ప్రజలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కూసా రవీందర్, చేపూరి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో బర్త్ డే వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.సిరిసిల్ల పట్టణానికి చెందిన కొండి ప్రశాంత్ జన్మదిన వేడుకలను తన మిత్రులు తంగళ్ళపల్లి మండలం మండేపల్లి ప్రభుత్వ వయో వృద్ధాశ్రమంలో జరిపారు. స్నేహితుని పుట్టినరోజును పురస్కరించుకుని మిత్రులు మానవత్వం చాటుకున్నారు.కేక్ కట్ చేయడం,పార్టీలకు బదులుగా వృద్ధాశ్రమంలో ఉన్నవారికి పండ్లు పంపిణీ చేసి,అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్నేహానికి,సేవకు నిజమైన నిర్వచనం ఇది అని మిత్రులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్వాల సాయిరాం,మిత్రులు భరత్,జక్కని శేఖర్,శ్రీధర్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

వెల్జీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వెల్జీపూర్ గ్రామంలో ఆదివారం సిరిసిల్ల వంశీ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలోఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నవీన్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో డాక్టర్ నేరెళ్ల వంశీధర్ గౌడ్,కపిల్ సాయి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్థులకు వైద్య సేవలు అందించారు. సుమారు 300 మంది రోగులకు షుగర్,రక్తపోటు (బీపీ) పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు.అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని గ్రామస్థులు తెలిపారు.శిబిరానికి విశేష స్పందన లభించగా,నిర్వాహకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఎల్ఏలకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘన సన్మానం

గుండాల, జులై 19 ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జిల్లా స్థాయిలో ముందంజలో నిలిచిన గుండాల మండల బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్ఏలు) సేవలను ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ప్రశంసించారు. ఆలేరు పట్టణంలో ఆదివారం నిర్వహించిన బీఎల్ఏల సమావేశంలో వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడంతో పాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, కొత్త ఓటర్ల నమోదుకు కృషి చేయడం, మార్పులు, చేర్పులు, తొలగింపులను సక్రమంగా పూర్తి చేయడంలో గుండాల మండల బీఎల్ఏలు విశేషంగా శ్రమించారని కొనియాడారు. వారి సమిష్టి కృషి ఫలితంగానే గుండాల మండలం జిల్లాలోనే ఉత్తమ పనితీరు కనబరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువై ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని పెంపొందించేలా ఇదే నిబద్ధతతో పనిచేయాలని బీఎల్ఏలకు సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మడూరి నరేష్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, బీఎల్ఏలు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎంబీబీస్ సీటు సాధించిన ఆర్టీసీ ఉద్యోగి కుమారుడు

మిర్యాలగూడ, జూలై 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న మందుల గోవర్ధన్ సంపూర్ణ దంపతుల కుమారుడు మందుల దీపక్ ఎంబీబీఎస్ లో సీటు సాధించాడు. మిర్యాలగూడ అభ్యాస్ పాఠశాలలో చదివిన దీపక్ పదో తరగతి లో 10 జీపీఏ సాధించాడు. హైదరాబాద్ నారాయణ కళాశాలలో ఇంటర్ చదివిన దీపక్ బైపీసీ లో 967 మార్కులు సాధించి నీట్ ఎంట్రన్స్ రాశాడు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 489 మార్కులు సాధించి డాక్టర్ సీటు దక్కించుకున్నాడు. వైద్య విద్యలో రాణించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని దీపక్ పేర్కొన్నారు.

శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో వైభవంగా ఆషాఢ పంచమి పూజలు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

ఆషాఢ మాస శుక్ల పక్ష పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక శ్రీ సూర్య ధన్వంతరి ఉషా ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.హిందూ సంప్రదాయంలో ఆదివారం సూర్య భగవానునికి అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కావడంతో,ఈ పవిత్ర దినాన సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం, ఆయుష్షు,విజయం,సంపద కలుగుతాయని భక్తులు నమ్మకంతో ఆలయానికి తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయంలో సూర్య భగవానునికి శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం స్వామి వారికి విశేష పూజలు చేసి,ప్రత్యేక పల్లకి సేవను కనులపండువగా జరిపారు.ఈ సందర్భంగా భక్తులు తమ కోరికలు నెరవేరాలని స్వామి వారికి భక్తిశ్రద్ధలతో ముడుపులు సమర్పించారు. ఆరోగ్య ప్రదాత అయిన సూర్య ధన్వంతరి స్వామి వారి కృపతో భక్తులందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ఆలయ కమిటీ



ఆధ్వర్యంలో ఖిఅమృత నిర్గుండి కషాయాన్నిఖి భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ విశేష పూజా కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,రఘునందన్, హరీష్,ఆలయ అర్చకులు శ్రీహరి,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆవాస విద్యార్థులకు
స్కూల్ యూనిఫాం పంపిణీ

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

సేవా భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద, దళిత విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వాల్మీకి ఆవాస విద్యార్థులకు యశ్స్వి ఎలక్ట్రానిక్స్ అధినేత కోటగిరి శ్రీనివాస్‌మంగ దంపతులు పాఠశాల యూనిఫామ్స్ అందజేశారు. శ్రీనివాస్ గారి తల్లి వరలక్ష్మి జ్ఞాపకార్థం ఆవాసంలోని 65 మంది విద్యార్థులకు రూ.50,000 విలువచేసే దుస్తులను కోటగిరి శ్రీనివాస్‌మంగ దంపతులు మరియు కుమారుడు ఆహ్వాన్ గారు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆవాసం సహా కోశాధికారి ఎలుగందుల కైలాసం గారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసి వాల్మీకి ఆవాసంలో ఉచిత విద్య, వసతి తో



పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. సమాజంలోని దాతల సహకారంతో ఆవాస విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. కోటగిరి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవాసం కోశాధికారి సిరిపురం శ్రీనివాస్, కమిటీ సభ్యులు చిత్తారి మధుకర్, బొమ్మెర సత్యం, ఆవాస ప్రముఖ్ సుద్దాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కరువు, నీటి నిర్వహణపై ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలి

మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :



కరువు, నీటి నిర్వహణపై ప్రభుత్వ వైఖరిని మార్చుకోవాలి అని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పత్రికా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, యువజన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొంటున్న కరువు పరిస్థితులు, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ శాఖ గత ఆరు నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని విమర్శించారు.రాష్ట్రానికి ప్రాణహిత నది ప్రధాన నీటి వనరుగా ఉన్న నేపథ్యంలో, ఆ నీటిని సమర్థంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మేడిగడ్డ బ్యారేజీపై జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ ఎన్ డి ఎస్ ఏ సూచనలు ఉన్నప్పటికీ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోలేదని ఆరోపించారు.పోలవరం ప్రాజెక్టులో కాఫర్ డ్యాం నిర్మాణాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో కూడా తక్కువ వ్యయంతో కాఫర్ డ్యాం నిర్మించి నీటి నిల్వకు చర్యలు తీసుకోవచ్చన్నారు. ఎల్‌నినో ప్రభావం రెండేళ్ల వరకు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎరువుల ధరలు పెరగడం, సాగునీటి కొరత, విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటి సమస్యలు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాయని అన్నారు. గ్రామాల్లో రైతులకు రాత్రిపూట విద్యుత్ నిలిపివేసి ఉదయం అనిశ్చితంగా సరఫరా చేస్తున్నారని, దీనివల్ల వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.తాగునీరు, సాగునీరు, విద్యుత్ రంగాల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సూచించిన విధంగా సన్న వడ్ల సాగు చేపట్టిన రైతులు ప్రస్తుతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. క్రాప్ హాలిడే ప్రకటిస్తే ఎకరానికి రూ.20 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.పంటల బీమా అమలు సక్రమంగా లేదని, రైతుల సమస్యలపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహించాలని కోరారు. తాను రాజకీయ విమర్శల కోసం కాకుండా తన అనుభవంతోనే ఈ అంశాలను ప్రస్తావిస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో సర్పంచులు రమేష్, బుక్య భారతి చిరంజీవి, మాజీ సర్పంచ్ అజ్మీరా శ్రీలత శ్రీనివాస్, తేలు రాజు, కొలుముల రమణ, రాంచంద్ర రెడ్డి సత్యం రావ్ ,ఆకుల రాజిరెడ్డి ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ , బేర మహేష్, నర్సింహారెడ్డి, ఆనంద్ రెడ్డి, జగన్, మల్లేశం, సతీష్ గౌడ్, రవి, రాయమల్లు, గంగమల్లు, పురుషోత్తం, మదన్, బాస మల్లేశం తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేచపల్లి జగన్నాథస్వామి ఆలయంలో
ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని ఆదివారం శ్రీ జగన్నాథస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ యువజన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి కూడా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి వేదమంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అభివృద్ధి, ప్రజల



సుఖశాంతి, రైతులు సుభిక్షంగా ఉండాలని వారు స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రమేష్, బుక్య భారతి చిరంజీవి, మాజీ సర్పంచ్ అజ్మీరా శ్రీలత శ్రీనివాస్, తేలు రాజు, కొలుముల రమణ, రాంచంద్ర రెడ్డి, ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ , బేర మహేష్, నర్సింహారెడ్డి, ఆనంద్ రెడ్డి, జగన్, మల్లేశం, సతీష్ గౌడ్, రవి, రాయమల్లు, గంగమల్లు, పురుషోత్తం, మదన్, బాస మల్లేశం తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



ఘనంగా అచ్చుబండ
పోచమ్మ తల్లీ బోనాలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాప్ లోగల శ్రీ శక్తి గణపతి సర్కిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతలు నెత్తిన బోనమెత్తుకోని గ్రామంలోని ప్రధాన వీధులగుండ డిజే చప్పుళ్ళు, డప్పు చప్పుల్లా నడుమ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం అచ్చుబండ పోచమ్మ తల్లీ ఆలయానికి చేరుకొని తమతో తెచ్చిన బోనం నావేద్యం అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మోరపల్లిలో ఘనంగా
పోచమ్మ తల్లీ బోనాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులు బోనాల ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల సందర్భంగా గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనమెత్తుకొని గ్రామ ప్రధాన వీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.డీజే చప్పుళ్లు, డప్పు వాయిద్యాల నడుమ సాగిన ఈ శోభయాత్ర ఊరంతా పండుగ వాతావరణాన్ని నింపింది.అనంతరం భక్తులు పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని తాము తెచ్చిన బోనం, గూడాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ ఉత్సవాల్లో అమ్మవారు,రాక్షసుడి వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా,చిన్నారులు వేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య,గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, మాజీ సర్పంచ్ బోల్లే గంగారాం,మాజీ ఎంపీటీసీ కర్నె భూమారెడ్డి,పద్మశాలి సంఘం నాయకులు పిన్నంశెట్టి సదానందం,కొక్కుల గణేష్,రాపల్లి రవి,గాజెంగి రమేష్,గంగాధర్,దీకొండ రమేష్,రాజన్న,శ్రీను,సురేష్,రాము,భాస్కర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కులబంధువులు,మహిళలు పాల్గొన్నారు.

ఎల్‌నినో సవాల్‌ను సమిష్టిగా ఎదుర్కొందాం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షలో మంత్రుల పిలుపు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:





ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో రైతులు, ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వ యంత్రాంగం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వార్డు సభ్యుడి నుంచి కలెక్టర్ స్థాయి వరకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి ప్రకృతి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై గ్రామ గ్రామాన రైతులకు అవగాహన కల్పించాలని, భూగర్భ జలాలు,సాగునీటి లభ్యతపై స్పష్టమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో అందించాలని చెప్పారు.పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎల్‌నినోను రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా రైతుల సంక్షేమ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజల్లో ధైర్యం నింపేలా యంత్రాంగం పనిచేయాలని సూచించారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని తెలిపారు. ఇంటి నిర్మాణ అనుమతులకు వీటిని తప్పనిసరి చేయాలని ఆదేశించారు. వరుణ దేవుని కృప కోసం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కరోనా సమయంలో మాదిరిగానే సమన్వయంతో పనిచేసి ఎల్‌నినో సంక్షోభాన్ని అధిగమిద్దామని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్,చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కందులు, నువ్వులు, పప్పుధాన్యాల వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, సాగునీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యేకు డీఎంఎఫ్ నిధుల నుంచి రూ. కోటి చొప్పున కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో రైతులు సాగునీటి, ప్రజలు తాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని, వైరల్ ఫీవర్లు పెరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్‌లో వైద్య శాఖ అప్రమత్తంగా ఉండి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ప్రభుత్వం పంటల బీమా ప్రీమియం చెల్లించి, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు..కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోయాయని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని, వరద కాలువ, కాకతీయ కెనాల్‌లో నీటి ప్రవాహం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వర్షపాతం తక్కువగా నమోదవుతున్నందున రైతులు వరికి బదులుగా నువ్వులు, ఇతర ఆరుతడి పంటల సాగు వైపు మళ్లాలని సూచించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారని, రాజకీయాలకు తావు లేకుండా రైతులకు భరోసా కల్పించాలని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలు, పంటల మార్పిడి విధానాన్ని ప్రతి రైతుకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు,వివిధ శాఖల ఉన్నతాధికారులు,తదితరులు పాల్గొన్నారు...

కరీంనగర్ జిల్లాను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో ఆదివారం ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.పంటల మార్పిడి విధానం, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహిస్తూ కరీంనగర్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను ఆదుకోవడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని, తక్కువ వర్షపాతం పరిస్థితులపై ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేస్తున్నామని చెప్పారు..వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, విద్యుత్, భూగర్భ జలాల శాఖల అధికారులతో సమన్వయంగా పనిచేస్తూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విపత్కర పరిస్థితులను రైతులకు వివరించి ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లాలో గతంలో వరి సాగు అధికంగా ఉండేదని, ఈసారి సాగు తగ్గి రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ మార్పును మరింత ప్రోత్సహిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.కంది, నువ్వులు, వేరుశనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని, ప్రభుత్వం సబ్సిడీతో ప్రోత్సహిస్తున్న ఆయిల్‌పామ్ సాగుపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. గతంతో పోలిస్తే ఈసారి వరి సాగు తగ్గిందని, ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణం పెరిగేలా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని వివరించారు.

కరీంనగర్ డెయిరీ చైర్మన్‌కి డాక్టరేట్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ డెయిరీ చైర్మన్ సి.హెచ్. రాజేశ్వరరావుకు అమెరికాలోని మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందనీ డెయిరీ ఎండి శంకర్ రెడ్డిఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు... పాడి పరిశ్రమలో రైతుల సాధికారతకు,పాల ఉత్పత్తి పెంచడానికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కిందనీ తెలిపారు. ఆదివారం న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్‌ను ఆయన స్వీకరించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



కరీంనగర్ వార్త

అల్ఫోర్స్ ఎక్సెల్ క్యాంపస్
నయా దౌర్ సాంస్కృతిక వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో ఆదివారం అల్ఫోర్స్ ఎక్సెల్ బాలుర రెసిడెన్షియల్ కళాశాల ఆధ్వ ర్యంలో "నయా దౌర్" పేరుతో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి సరస్వతి మాత విగ్రహానికి పూజ చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పోటీ ప్రపంచంలో విషయ పరిజ్ఞానంతో పాటు ప్రతిభను చాటుకోవాలని, అల్ఫోర్స్ విద్యాసంస్థలు ప్రారంభం నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. 2025..26 విద్యా సంవత్సరంలో వివిధ పరీక్షల్లో అల్ఫోర్స్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అభినందించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను నిరంతరం సమీక్షించుకుంటూ మరింత ప్రతిభ కనబరచాలని సూచించారు. వేడుకల్లో భాగంగా 2025..26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు తోటి జర్నలిస్టుల పరామర్శ

◉ జర్నలిస్టు తండ్రి ఏడాది మాసికం సందర్భంగా నివాళులర్పించిన తోటి జర్నలిస్టులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



సీనియర్ రిపోర్టర్ లైశెట్టి రాజు తండ్రి దివంగత లైశెట్టి భూమయ్య ఏడాది మాసికం ఆదివారం జరిగింది. తోటి జర్నలిస్టులు ఆయన నివాసానికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొని సీనియర్ రిపోర్టర్ లైశెట్టి రాజు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భూమయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మాట్లాడిన జర్నలిస్టులు, దివంగత లైశెట్టి భూమయ్య నిరాడంబర జీవనం, ఉన్నత విలువలు, సమాజం పట్ల ఆయనకున్న సేవాభావాన్ని స్మరించుకున్నారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు యూనియన్ వ్యవస్థాపకుడు అరెల్లి మల్లేష్, అంకరి ప్రకాష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, కాల్వ రమేష్, వెంకటేష్, తిరుపతితో పాటు పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.

ఇసుక మహా పిఠం

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవస్థలు.....

అర్ధాంతరంగా ఆగిపోయిన ఇందిరమ్మ ఇండ్లు...



జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త: సముద్రం తలాపున ఉన్న చేప దూపకేడ్చిన సందర్భంగా ఉంది ఇసుక పరిస్థితి.మానేరు వాగు తలాపున ఉన్న ఇసుక ధరలు మాత్రం ఆకాశానంటాయి. పేద ప్రజలు ఇల్లు కట్టుకుందామంటే ఇసుక దొరకని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల ఇసుక పాలసీతో సామాన్యుడి సొంతింటి కల నెరవేరడం లేదు. గతంలో మండల ప్రజలకు ట్రాక్టర్ ఇసుక రూ 2000 లోపు లభించేది. ప్రస్తుతం ఇసుక సామాన్య ప్రజలకు అందుబాటు ధరలో లేకుండా పోయి మహాపిఠం అయింది. ఇప్పుడు రూ 4000 నుండి 7000 వరకు చేరుకుంది. ప్రభుత్వం అందుబాటు ధరల్లో ఇసుక సరఫరా చేస్తామని ప్రకటించినప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించక పోవడం పలు విమర్శలకు తావిస్తుంది.పెరిగిన ధరలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. వర్షాకాలం కారణంగా ధర మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు జంకుతున్నారు. ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చెక్ పోస్టుల పర్యవేక్షణలో నిర్లక్ష్యం కారణంగానే ధరలు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్లూ కోర్ట్స్ సిబ్బంది ఇసుక ట్రాక్టర్లు పట్టుకోవడమే డ్యూటీ అనే రీతిలో ఉంది. కొందరు డబ్బులు వసూలు చేసి బ్లూ కోర్ట్స్ ఇబ్బందికి ముట్ట చెబుతున్నారని అందువలన వీళ్ళ ముందు నుంచి ఇసుక ట్రాక్టర్లు వెళ్లిన పట్టించుకోరని పలువురు ఆరోపిస్తున్నారు. వారానికో రెండు వారాలకో ఒక్క ట్రాక్టర్ పట్టుకుంటూ ఇసుక దొరకదనే భావన ప్రజల్లో కలిగించే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు ఇసుక పట్టుకుంటున్నారని వినియోగదారుల నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇసుక ధరలు రికార్డు స్థాయిలో పెరిగేందుకు కొందరు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. అమాంతం పెరిగిన ఇసుక ధరలతో లబ్ధిదారులు బెంబేలెత్తుతున్నారు. పెరిగిన ధరలను నియంత్రించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలకు ఇసుక అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు.

పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

వొడితల ప్రణవ్ బాబు



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

"ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం చూడటమే, వారికి సొంత గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం" అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. ఆదివారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ఎండి. మోలానా సలీం దంపతుల ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... "ఒక సామా న్యుడి జీవితంలో సొంతిల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం మాత్రమే కాదు, అది ఒక పెద్ద కల అని, ఆ కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం, మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపును ఎటువంటి వివక్షకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా పూర్తి చేశాం అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కాలన్నదే మా విధానం అని, ఇక రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కూడా ఇదే పారదర్శకతను పాటిస్తాం అని అన్నారు. నిరుపేదలు ఎవరూ కూడా ఇల్లు లేక ఇబ్బందులు పడకూడదని, హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి అభాగ్యుడికి ఆసరాగా నిలిచి, వారి సొంతింటి కలను నిజం చేసే వరకు నేను విశ్రమించనని తెలిపారు. పక్కా ఇంటితో పాటు, గౌరవప్రదమైన జీవితాన్ని అందించడమే నా ముందున్న ఏకైక లక్ష్యం అని, అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కళ్లతో మన నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తాం," అని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి, ఉప సర్పంచ్ కాశిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నాడి రవీందర్ రెడ్డి, యాళ్ళ రాజేశ్వర్ రెడ్డి, పోతారం భాస్కర్, మిడిదొడ్డి రాజు, బొక్కల రాంరెడ్డి, రత్నాకర్ రెడ్డి, గొపగోని మల్లేష్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని ఆలయాల్లో జలాభిషేకం

కప్పతల్లి ఆట.



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము బొంతుపల్లి గ్రామములో ఆదివారం గ్రామ సర్పంచ్ బావు సంపత్,ఉప సర్పంచ్ చదువు నర్సింహా రెడ్డి ఆధ్వర్యములో గ్రామస్థులు వర్షాలు కురవాలని గ్రామములో కప్పతల్లి ఆడుతూ,ఆ గ్రామ దేవతల జలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బావు సంపత్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా వర్ష కాలం ప్రారంభమై 50 రోజులు కావస్తున్న పోసిన నార్లు నాటు వేయడానికి సరి పడ నీరు లేక ముదిరి పోతున్నాయని, మొలిసిన పత్తి మొక్కలు ఎండి పోయే ప్రమాదముందని,దీనికి దేవుడే దిక్కని భావించిన మా ఆధ్వర్యములో చౌడాలమ్మ పిల్లతో బోనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి,కర్ర మంజుల,చొప్పరి జ్యోతి, తాటికొండ పావని, పొన్నాల జ్యోతి, రత్నాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, ఎల్లయ్య, సమ్మయ్య, రాయమల్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

కీలక సూచనలు చేసిన నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



జమ్మికుంట,హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో పార్టీ కో ఆర్డినేటర్లు, బిఎల్ఏ లతో జూమ్ కాల్ ద్వారా కీలక సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటరు నమోదు ప్రక్రియపై ఆరా తీశారంటే, పార్టీ ఈ అంశాన్ని ఎంత సీరియస్‌గా తీసుకుందో అర్థం చేసుకోవాలని ప్రణవ్ గుర్తు చేశారు. ఒక్క ఓటు కూడా గల్లంతు కాకుండా చూడాలని, ఓటరు నమోదు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పక్కాగా వ్యవహరించాలని కార్యకర్తలకు సూచించారు. మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్ ప్రక్రియలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, క్షేత్రస్థాయిలో డేటాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. బూత్ స్థాయి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్తున్నప్పుడు ఎదురయ్యే సమస్యలను తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తాను అందుబాటులో ఉంటానని వొడితల ప్రణవ్ హామీ ఇచ్చారు.రాబోయే రోజుల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేస్తూ, పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

హుజూరాబాద్ వార్త



రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి



జమ్మికుంటహుజూరాబాద్, ప్రభాత వార్త: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాల్లో రెండు లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీకి చర్యలు చేపట్టాలని ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఆర్థిక పరిస్థితి నెపంతో ఉద్యోగులకు రిటైర్ మెంట్ బెనిఫిట్ నిధుల చెల్లింపులు, కొత్త ఉద్యోగ నియామకాలను చేపట్టకుండా ఉండేందుకే రిటైర్ మెంట్ వయో పరిమితిని పెంచి నిరుద్యోగ సమస్యకు కారణమవుతున్నారని రామారావు మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్‌లో ఓ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర, ఉమ్మడి జిల్లాల ప్రజా సంఘాల నాయకుల సమావేశంలో పోలాడి రామారావు మాట్లాడుతూ... తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇంటికో ఉద్యోగం నినాదం పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకుల 10ఏళ్లలో ఉద్యోగాల భర్తీలో నిర్లక్ష్యం చేసి నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం చేసి వారి ఆగ్రహానికి పాలకులు మూల్యం చెల్లించుకున్నారని అన్నారు. యువతకు ఉద్యోగాలు, అన్నదాతలకు అండగా ఉంటామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత పాలకులు పగ్గాలు చేపట్టి రెండున్నరేళ్లు గడుస్తున్నా కేవలం 26వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. రెండు లక్షలకు పైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలో కుంటి సాకులతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను కూడా చెల్లింపులు చేయడం లేదన్నారు. నిరుద్యోగ భృతి హామీని ఆటకెక్కించారన్నారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. రాష్ట్రంలో పాలక ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలకు దిగి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా ఖాళీగా ఉన్న కోటి 68 లక్షల ఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యపు ధోరణి విడనాడి తక్షణమే భర్తీ చేయాలని రామారావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కరించడంలో పాలకుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ వచ్చే నెలలో హైదరాబాద్ ధర్నా చౌక్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించుటకు సమావేశంలో తీర్మానించినట్లు సమావేశం అనంతరం మీడియాకు పోలాడి రామారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు చందుపట్ల నర్సింహారెడ్డి, తాడిశెట్టి పశుపతి, కొత్తకొండ రవీందర్ రావు, పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, అండెం ప్రభాకర్ రెడ్డి, మహంకాళి రాజన్న, వేముల సుదర్శన్ రెడ్డి, మూగల మహేందర్ రెడ్డి, బోయినపల్లి శ్రీనివాస్ రావు, జంపాల నర్సయ్య, బచ్చు ఆనందం తదితరులతో పాటు ఉమ్మడి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీనీ ప్రధానిగా.. చేయడమే లక్షణంగా కృషి చేయాలి

మాజీ మండల అధ్యక్షుడు.

వీణవంక, ప్రభాత వార్త: రాహుల్ గాంధీని ప్రధాని గా చేయడమే లక్షణంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని వీణవంక మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరమెంతైన ఉందన్నారు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి పక్షాన నిలబడాలన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు. దేశములోని ప్రతి వర్గ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఆయన ను ప్రధానిగాచేస్తే భారత దేశం మరింత అభివృద్ధి, సమానత్వం,స.మానత్వ విలువల దిశగా ముందుకు సాగుతుందని కార్యకర్తలు నమ్ముతున్నారని హుస్సేన్ వివరించారు. .

ప్రజా ఉద్యమాల గళం కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు విప్లవ నివాళి

ఎన్టీపీసీ,ప్రభాతవార్త:





ప్రజా విప్లవ కవి, ప్రజా గాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న మరణం ప్రజా ఉద్యమాలకు, సాహిత్య-సాంస్కృతిక రంగానికి తీరని లోటని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు జే.వి. చలపతిరావు అన్నారు. ఆదివారం ఎన్టీపీసీ జ్యోతినగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కామ్రేడ్ నాగన్న సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జే.వి. చలపతిరావు మాట్లాడుతూ, నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ పోరాటాల స్ఫూర్తిని తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన ప్రజా గాయకుడిగా నాగన్న చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అరుణోదయ ప్రజా సాంస్కృతిక సంస్థ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన నాలుగు దశాబ్దాలకుపైగా ప్రజా ఉద్యమాలకు అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. రైతులు, కార్మికులు, విద్యార్థులు, అణగారిన వర్గాల సమస్యలను తన విప్లవ గీతాల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించిన నాగన్న, అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి శ్వాస వరకు ప్రజా ఉద్యమాల కోసం కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ప్రజల హక్కుల సాధన కోసం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సభకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ. నరేష్ అధ్యక్షత వహించగా, అరుణోదయ జిల్లా అధ్యక్షులు బతుకుల రాజన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ. కృష్ణ, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సుమారు 200 మంది హాజరైన ఈ సభలో అరుణోదయ కళాకారులు కామ్రేడ్ నాగన్నను స్మరిస్తూ విప్లవ గీతాలు ఆలపించి నివాళులర్పించారు.

ఓదెల స్టేషన్ అభివృద్ధి రైళ్ల హాల్టింగ్‌కు కృషి చేయాలని కేంద్రమంత్రికి వినతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి చేయాలని ప్రయాణికులకు అవసరమైన రైళ్ల స్టాపేజీలు కల్పించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన తాటికొండ వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, రమేష్ పూజారి లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓదెల రైల్వే స్టేషన్ ఈ ప్రాంత ప్రజలకు అత్యంత కీలకమైన రవాణా కేంద్రంగా ఉందన్నారు. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, పరిసర గ్రామాల ప్రజలు పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్ తదితర నగరాలకు ఈ స్టేషన్ నుంచే ప్రయాణిస్తున్నారని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాల్లో ఒకటైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ఓదెలలో ఉందని ఈ దేవాలయానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటారని అందరి సౌకర్యం కోసం ఓదెల రైల్వే స్టేషన్లో ఎక్స్రెస్ రైళ్ల హాల్టింకు కృషి చేయాలని ఓదెల రైల్వే స్టేషన్ కు 2024 2025 సంవత్సర కాలంలో 59 లక్షల 230 99 రూపాయల ఆదాయం వచ్చిందని అయితే స్టేషన్‌లో తగిన రైళ్ల స్టాపేజీలు లేకపోవడం, గతంలో ఆగిన కొన్ని రైళ్లను నిలిపివేయడం, ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్టాపేజీలు లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని అదేవిధంగా స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, తాగునీటి సౌకర్యం, రాత్రి వేళల్లో తగిన లైటింగ్, ప్రయాణికుల నిరీక్షణ మందిరాలు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులు కూడా అందుబాటులో లేకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని అందువల్ల కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఓదెల రైల్వే స్టేషన్‌ను ఎంపిక చేసి సమగ్రంగా అభివృద్ధి చేయాలని, ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమైన రైళ్లకు స్టాపేజీలు కల్పించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి వారిని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటికొండ వెంకటేశ్వర్లు తాటికొండ కృష్ణమాచారి రమేష్ పూజారి ఉన్నారు

మెదక్‌లో మెరిసిన తాండ్ర గమన

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో గమనకు కాంస్యం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మెదక్‌లో జూలై 18న నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దపల్లి జిల్లా క్రీడాకారిణి తాండ్ర గమన ప్రతిభ చాటింది. 3 కిలోమీటర్ల పరుగు పందెంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయిలో మూడో స్థానాన్ని దక్కించుకుని కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఈ విజయంతో పెద్దపల్లి జిల్లా క్రీడా రంగానికి మరో గౌరవాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అథ్లెట్ల మధ్య జరిగిన పోటీలో గమన ఆరంభం నుంచే ధైర్యంగా పోటీపడి చివరి వరకు తన వేగాన్ని కొనసాగిస్తూ పతకాన్ని ఖాయం చేసుకుంది. క్రమశిక్షణతో కూడిన సాధన, శిక్షణపై ఉన్న అంకితభావమే ఆమె విజయానికి కారణమని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించిన గమనను పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య, తల్లిదండ్రులు రాజు, సంధ్య, పీడీ ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లా, రాష్ట్రాలకు మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సత్తా చాటగలరని పేర్కొన్నారు. తాండ్ర గమన సాధించిన ఈ విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తుందని తెలిపారు. జిల్లా నుంచి మరింత మంది క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

గోరింటాకు సంబరాలతో సందడిగా బాలాజీ నగర్

మార్కండేయ కాలనీలో మహిళల ఆనందోత్సాహం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఆషాడశ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గోదావరిఖని మార్కండేయ కాలనీలోని బాలాజీ నగర్‌లో మహిళలు గోరింటాకు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకుని శ్రావణ శోభను ఆహ్లాదకరంగా ఆవిష్కరించారు. వేడుకల సందర్భంగా మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, మంగళహారతులు ఇస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై మహిళలను అభినందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మహిళలుఆషాడ, శ్రావణ మాసం కుటుంబాలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ముగిసింది.



పెద్దపల్లి వార్త

ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం బాలరాజ్ పల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బీరన్న ఆలయం వరకు ఎన్ ఆర్ ఈజీఎస్ ఐదు లక్షల రూపాయల నిధులతో ఆదివారం రోజున సిసి రోడ్ నిర్మాణం పనులు గ్రామ సర్పంచ్ కుంటూరి అంజమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంటూరి అంజమ్మ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోరికంటి హరికిషన్, దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, గ్రామ పాలకవర్గం సభ్యులు, మాజీ సర్పంచ్ కుంటూరి రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ అడువాల తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ త్వరగా కోలుకోవాలని పాదయాత్ర

కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు జనసేన నాయకుల నడక

గోదావరిఖని, ప్రభాత వార్త:



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసేన నాయకులు ప్రత్యేక పాదయాత్ర నిర్వహించారు. కరీంనగర్ నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేపట్టి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవను కొనసాగించాలని, ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు నాయకులు తెలిపారు. పాదయాత్ర మార్గమంతా పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రమేష్, కంది రఘు, కాశిపాక విజయ్ పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు. పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని వారు ఆకాంక్షి ంచారు. కొండగట్టులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాదయాత్ర ముగిసింది.

ఘనంగా ఎల్లమ్మ తల్లి ఆషాడమాస బోనాలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఆదివారం రోజున ఎల్లమ్మ తల్లి ఆషాఢమాస బోనాల సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన అమ్మ వారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు అడ్డగుంట చంద్రయ్య, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త

అంజన్న ఆలయానికి మంగళ వాయిద్యాల శోభ

విధుల్లో చేరిన ఇద్దరు మంగళ వాయిద్యకారులు

మల్యాల /ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని దేవాలయాల్లో ఖాళీగా ఉన్న మంగళ వాయిద్య కళాకారుల పోస్టులను భర్తీ చేసిన నేపథ్యంలో, ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో నియమితులైన ఇద్దరు మంగళ వాయిద్య కళాకారులు మంగలి సుదర్శన్ బాబు ,తిరుమల వెంకట అశోక్ లకు ఆలయ ఈవో ఆంజన రెడ్డి బాధ్యతలు అప్పగించడంతో వారు ఆదివారం విధుల్లో చేరారు. ఇకపై స్వామివారి నిత్యకైంకర్యాలు, ప్రత్యేక పూజలు, ఉత్సవాలు, చిన్న హనుమాన్ జయంతి, పెద్ద జయంతి మరియు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా మంగళ వాయిద్యాల నాదంతో ఆలయంలో భక్తిమయ వాతావరణం మరింత శోభాయమానంగా మారనుంది. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడంతో ఆలయ సేవలు మరింత మెరుగుపడతాయని, భక్తులకు సంప్రదాయబద్ధమైన ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని ఆలయ ఈఓ అంజనా రెడ్డి తెలిపారు.

మల్యాల లో ఘనంగా ఆషాడ బోనాల పండుగ

మల్యాల /ప్రభాత వార్త



ఆషాడ మాసం సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా డప్పు చప్పుడు విన్యాసాలతో మహిళలుబోనాలు నెత్తిన పెట్టుకొని ముత్యంపేట సమీపంలో గల పోచమ్మ తల్లి దేవాలయానికి వెళ్ళి ఆలయంలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించుకున్నారు,

రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో ఆదివారం గుర్రం రవీందర్ రెడ్డి గుండె నొప్పితో మృతి చెందాడు. మృతి చెందిన రవీందర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డిలు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం

గంగాధర,ప్రభాత వార్త

మండలంలోని రంగారావు పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి శంకరయ్య తోపాటు పాలకవర్గం సభ్యులు ఆదివారం "జాతీయ కళ రత్న" అవార్డు గ్రహీత ఇమ్మ డోజు శ్రీనివాస్ చారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి శంకరయ్య మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారులను గుర్తించిన జన సాహిత్య అకాడమీ సంస్థ శ్రీనివాస్ కు జాతీయ కళ రత్న అవార్డు ను ప్రదానం చేయడం చాలా సంతోషం అని పేర్కొన్నారు . ఉప సర్పంచ్ ద్వావా బహదూర్ రెడ్డి,వార్డు సభ్యులు,వీఓ,గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు



నూరుభాషా దూదేకుల సంఘం అధ్యక్షులుగా సల్మాన్ ఎన్నిక

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షునిగా ముత్యంపేట గ్రామానికి చెందిన యం డి సల్మాన్ ఎన్నికయ్యారు, ఆదివారం గౌరవ అధ్యక్షులు మహ్మద్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,సంఘంఉపాధ్యక్షులు గా రఫీ (లాంబడిపల్లి) సజాన్ (రాంపూర్)క్యాషియర్ గాఅబ్దుల్లా(పోతారం) జనరల్ సెక్రెటరీ గా కజమియా(లంబడిపల్లి)అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ గా అజీజ్ (తాటిపెల్లి)ఆర్గనైజింగ్ సెక్రటరీ గా రాజ్ మహ్మద్ (రాంపూర్)పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ గా యూసుఫ్ ప్రెస్ సెక్రటరీగా షబ్బీర్(మల్యల్) లీగల్ అడ్వైజర్ గా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సద్దాం అడ్వకేట్ (రామన్నపేట)కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు

గుండి విద్యార్థులకు ఘన సన్మానం..

రామడుగు, ప్రభాతవార్త



ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివి పదవ తరగతి లో 500 లకు పైగా మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులను కరీంనగర్ జిల్లా కేపి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.రామడుగు మండలం లోని గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అయేషా సిద్ధికా 536,మంద కీర్తన 531విద్యార్థులను ట్రస్ట్ చైర్మన్ పొన్నాల తిరుపతి,వైస్ చైర్మన్ పొన్నాల సంపత్,గౌరవ అధ్యక్షులు మునిగంటి లింగయ్య ల చేతుల మీదుగా విద్యార్థులకు సంయుక్తంగా శాలువ షిల్డ్ తో పాటుగా ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ భగవంతయ్య,గ్రామ సర్పంచ్ గుమ్మడి మల్లేశం ఉపాధ్యాయుల బృందంకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు

ఘనంగా మాజి ఎంపీ జువ్వాడి చొక్కారావు జయంతి

రామడుగు, ప్రభాత వార్త :



కరీంనగర్ మాజి ఎంపి జువ్వాడి చొక్కారావు జయంతి సందర్భంగా కరీంనగర్ లోని చొక్కారావు విగ్రహానికి ఆదివారం నాడు కరీంనగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా వెంకట్రాంరెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలకు అయన చేసిన సేవలు మరువలేనివాన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జ్యోతి, స్వప్న, పద్మ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మునిసిపల్ మూడోవాడు కౌన్సిలర్ చిల్ల అర్చన శ్రావణకుమార్ కుమారుడు ఆదివారం సనారెడ్డినితో మరణించగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ మేరకు తప్పకుండా అర్చన కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మరణించడంతో వారి రోదనలు మిన్నంటాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అర్చన శ్రావణకుమార్ లను ఓదార్చి ప్రగాఢ సానుభూతి నీ తెలియపరిచారు. అలాగే రెడ్డి సంఘం నాయకులు గుర్రం రవీందర్ రెడ్డి గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలియజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ తిరుమల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల రాజశేఖర్, వడ్లూరు అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, పిట్టల వెంకటేష్, జిట్ట మంగ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

మల్యాల/ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా కొండగట్టు లోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ఆదివారం తెలంగాణ మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సి. పార్థసారథి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఈవో ఎస్. అంజనారెడ్డి శాలువాతో సత్కరించారు.దర్శనం అనంతరం పార్థసారథి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, రైతులందరికీ శుభం కలగాలని, మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని శ్రీ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఎల్నినో పరిస్థితుల వల్ల వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి రైతులు సాగు పనులు చేపట్టాలని ఆయన రైతులకు సూచించారు. గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రోజుల్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మల్యాల తహసిల్దార్ శ్రీనివాస్, గిర్దవార్ తిరుపతి, ఆలయ ఏ ఈ ఓ హరిహరనాథ్, సుపేరెండెంట్ సునీల్ ,చంద్రశేఖర్ లు పాల్గొన్నారు



సమస్యల సర్కార్ బడి.!

అరకొర వసతులతో విద్యార్థుల అవస్థలు
పర్యవేక్షించని విద్యాశాఖ అధికారులు
మరమ్మత్తులకు నోచుకోని మరుగుదొడ్లు
, ట్యాప్ లు, తలుపులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

సర్కార్ బడిని బతికించుకోవాలి.. ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపించకుండా, సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకొని, నాణ్యమైన విద్యను పొందాలని ప్రతి సమావేశంలోనూ, సభల్లో అధికారులు, పాలకులు ప్రసంగాలు చేస్తుంటారు. కానీ సర్కార్ బడుల్లో విద్యార్థులకు అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పించడంలో మాత్రం అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. వీరి ప్రసంగాలు విన్న తల్లిదండ్రులు విద్యార్థులను సర్కార్బల్ లో చేర్పిస్తే అక్కడ సరైన వసతులు లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. కొనరావ్ పేట మండలం బావుసాయిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మాత్రం కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పాలకులు పెంచినప్పటికీ, వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. మరుగుదొడ్డి పూర్తిగా కంపు కొడుతుండగా, మరొ మరుగుదొడ్డికి నీళ్లు పోక



నిలుస్తున్నాయి. మరుగుదొడ్డి కి తలుపులు శిథిలమాయణం పట్టికి దాని మరమ్మత చేయడంలో అధికారులు పట్టించుకోవడం లేదు. హ్యాండ్ వాచ్ చేసుకునే సమయంలో నల్లాలకు వ్యాపు లేక నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నారు. అదే ప్రదేశంలో శుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. పాఠశాల గదులకు తలుపులు శిథిలావస్థకు చేరగా



వాటి మరమ్మతులు చేయడంలో అధికారులు మొగ్గు చూపడం లేదు. పలుమార్లు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు కనీస సౌకర్యాలు



కల్పించాలని పలుమార్లు అధికారులు పాలకుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకుంటలేరని వాపోయారు. ఇప్పటికైనా వాటి మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు కనీన సౌకర్యాలు కల్పించడంతోపాటు పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పైపులైన్ పగిలే.. నీళ్లు లీకయ్యే

కొలనూరులో పలిగిన మిషన్
భగీరథ పైపు లైన్
మరమ్మతులు మరిచిన అధికారులు
నీళ్లతో చెరువుల మారిన చేను

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

పంట పొలాల నుంచి వెళ్లిన మిషన్ భగీరథ పైప్ లైన్ పైనే ఓ రైతు బోరు వేయడంతో అది కాస్త పగిలి నీరంతా ఉప్పెనల ఎగిసిపడుతుంది. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో ఆదివారం మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరంతా వృధాగా పోయింది. గ్రామానికి చెందిన రైతు తన పంట పొలంలో బోరు వేసే ప్రయత్నంలో అక్కడ నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రధాన పైప్ లైన్ పైన బోరు వేయడంతో అది కాస్త పగిలిపోయి నీరంతా



ఆకాశానికి ఎగిసిపడుతూ వృధాగా పోయింది.



రైతు అనాలోచిత నిర్ణయంతో పాటు అధికారుల పర్యవక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, మరోమారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా హోదాక పోతున్న నీటిని ఓడిసి పట్టుకోవడమే కాకుండా పైప్ లైన్ కు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

అఖండ భజన కార్యక్రమానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



చందుర్తి / ప్రభాతవార్త

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీ శనివారం చందుర్తి మండల కేంద్రంలో జరిగే అఖండ భజన కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మహాలక్ష్మి ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం ఎమ్మెల్యేకు ఆహ్వానాన్ని అందజేశారు, ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో మహాలక్ష్మి ఆలయంలో సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, 24 గంటల పాటు అఖండ భజన కార్యక్రమాన్ని ఆగకుండా నిర్వహిస్తుంటారు, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేను రావాలని ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్,ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షులు భాశెట్టి భాస్కర్ నాయకులు బాబు, కత్తి శంకరయ్య గౌడ్, డిష్ రాజు, మోతే బాబు, షిరిడి మల్లేశం తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం లో పలు బాధిత కుటుంబ సభ్యులను మరియు అనారో గ్యంతో బాధపడు తున్న పలు బాధితు లను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామ ర్శించారు. లద్నాపూర్ గ్రామంలో అనారో గ్యంతో బాధపడు తున్న పొట్ల వెంకటి నీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మరియు పాముల మల్లయ్య ఇటివల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. నాగేపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పొన్నం కొమురయ్య ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పన్నూరు లో జక్కుల దుర్గమ్మ ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. సెంటినరీ కాలనీ లో కోడిపాక (కాల్వ) నరసమ్మ ఇటివల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి మరియు అనారోగ్యంతో బాధపడుతున్న సివిల్ వాల్ ఆపరేటర్ సుధాటి సురేందర్ రావు మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఏ ఎల్ పి సింగరేణి కార్మికుడు కొమ్ము సందీప్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మ్యాదరవేణ కుమార్ యాదవ్, కాపర బోయిన భాస్కర్, అల్లం తిరుపతి, విజ్జగిరి భూమయ్య, బడికేల శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, రాజయ్య, అశోక్, సల్పాల సదానందం, మహేందర్ తదితరులున్నారు.



వేములవాడ వార్త



మర్రిగడ్డ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా హరీష్.



చందుర్తి/ ప్రభాతవార్త

. చందుర్తి మండలం మర్రిగడ్డ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా సంకోజీ హరీష్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ ఆశీస్సులతో రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాడనికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది మనీషా శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు, మాజీ సర్పంచ్ నేతికుంట జలపతి నాయకులు ధర్మపురి శ్రీనివాస్, ఏరెడ్డి వెంకట్ రెడ్డి, దారం బాల్ రెడ్డి, దారం రాజభూపాల్ రెడ్డి, పుల్లూరి కిరణ్ మారుపాక విట్టల్ గుర్రం మధు నేరెళ్ల నర్సయ్య, వాసం శ్రీనివాస్, నేతి కుంట తిరుపతి పుల్లూరి తిరుపతి,ఆదిత్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ యువజన సంఘం ఎన్నిక



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శ్రీరామ యువజన సంఘం నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లోకుర్తి లింబయ్య, ఉపాధ్యక్షులుగా తీపి రెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శిగా నాందేడపు సాగర్, సహాయ కార్యదర్శిగా చింతలపల్లి సుదర్శన్ రెడ్డి, కోశాధికారిగా కాటిపెల్లి మహేందర్ రెడ్డి లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కొత్త పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల వివాదం పై ఎమ్మెల్యేకు విన్నపం

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి ఆంగ్ల ఉపాధ్యాయులు రామచంద్రం మధ్యగత నెల రోజుల నుండి వివాదం జరుగుతుండగా ఈ సమస్య దాడికి దారి తీయడంతో గ్రామ సర్పంచి కటకం మల్లేశం ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి సమస్యను వివరించారు, ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య వివాదం పెరగడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ నాయకులు ఉన్నారు.

మంథని వార్త

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ముస్తాబాద్ ప్రభాత వార్త:

పోతుగల్ గ్రామములో సర్పంచ్ పెద్దిగారీ యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యములో 9 మంది లబ్ధిదారులకు 2లక్షల 6 వేల చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దిగారీ యాదమ్మశ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతి లబ్ధిదారుడు ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామశాఖ అధ్యక్షులు అనమేని రాజు,కేసిగాని రాజయ్య,కాంగ్రెస్ పార్టీ ఎన్ ఆర్ఐ జిల్లా అధ్యక్షులు తోట దర్మేంథర్,మెరుగు కిరణ్,మామిండ్ల ఆంజనేయులు,మాచర్ల బాలయ్య,రవి,అనమేని అంజయ్య,గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కోళ్ల మద్ది లో తెగిన ॥ కెవి .

విద్యుత్ మీటర్లు, గృహపకరణ వస్తువులు బుగ్గిపాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కోళ్ల మద్ది గ్రామంలో ఆదివారం 11 కెవి విద్యుత్ వైరు తెగిపడింది. విద్యుత్ వైర్ తెగి ఎల్ టి లైన్ పై పడడంతో గ్రామంలోని విద్యుత్ మీటర్లు, గృహోపకరమైన విలువైన టీవీలు, ఫ్రిజ్లు, ఫ్యాన్లు బుగ్గిపాలయ్యాయి. 11 కెవి విద్యుత్ వైర్ పై ఉడుతా అని ఎల్ టి లైన్ పై పడటంతో నష్టం జరిగినట్లుగా తెలుస్తుంది. గృహపకరమైన వస్తువులు కాలి బూడిద అయ్యాయి. దీంతో గ్రామంలోని పలు ఇండ్లలో విలువైన వస్తువుల కు తీవ్ర నష్టం వాటిల్లినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ దిలీప్ కుమార్ సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు.

వరుణుడి కరుణ కోసం రైతన్న ఎదురుచూపు

ఇల్లంతకుంట: ప్రభాతవా

వ్తర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఇల్లంతకుంట మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎలినినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో ఖరీఫ్ సాగు తీవ్ర అనిశ్చితిలో పడింది. మండలంలోని పలు గ్రామాల్లో రైతులు ఇప్పటికే నారుమడులు పోసినా,నీటి కొరత కారణంగా అవి ముదిరిపోతున్నాయికొంతమంది రైతులు బావులు,బోర్ల ఆధారంగా నాట్లు వేసినా,సాగునీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వర్షాల కోసం ఎదురుచూస్తూ రైతులు ప్రతిరోజూ ఆకాశం వైపు ఆశగా చూస్తున్నారు. వర్షాలు ఆలస్యం కావడంతో విత్తనాలు, ఎరువుల కోసం చేసిన పెట్టుబడులు వృథా అవుతాయనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురిసే ఒకటి రెండు జల్లులు కూడా పంటలకు సరిపోవని, విస్తృతంగా వర్షాలు కురవాల్సిన అవసరం ఉందని రైతులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ ఏడాది దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. వరుణుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలని మండల రైతాంగం ఆశగా ఎదురుచూస్తోంది.

కిట్స్‌వరంగల్‌కు కొత్త బిటెక్ ప్రోగ్రామ్‌ల మంజూరు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 19 ప్రభాతవార్త

వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్(కిట్స్ డబ్ల్యు), 2026-27 విద్యా సం వత్సరానికి రెండు కొత్త బి.టెక్.ప్రో గామ్‌లను ప్రవేశపెట్టింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి మాట్లాడుతూ ఇన్‌స్టిట్యూ ట్‌కు బి.టెక్. సిఎస్‌సి-సిఎస్ఇ(సైబర్ సెక్యూరిటీ), బి.టెక్. ఇసివి-ఇసిఇ(విఎల్ఎస్ఐడిజైన్ టెక్నా లజీ) కోర్సులతోపాటు బి.టెక్. కంప్యూ టర్ సైన్స్ ఇంజనీరింగ్ (డేటాసైన్స్)లో అదనపు సెక్షన్ మంజూర య్యా యని తెలిపారు. కొత్త బి.టెక్ ప్రో గ్రామ్‌లకు న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా కౌన్సి ల్‌ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎఐసిటిఇ) ప్రభుత్వం ఆమోదం తెలిపాయన్నారు.

ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక



రామగిరి ప్రభాతవార్త

సెంటినరీ కాలనీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా పొట్ట రాజయ్య, ఉపాధ్యక్షుడిగా కరుపాకల సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంఘ సభ్యులు, పెద్దలు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి పూలమాల వేసి నూతన అధ్యక్షుడు పొట్ట రాజయ్య మాట్లాడుతూ, ముదిరాజ్ సంఘం ఐక్యత, సభ్యుల సంక్షేమం, యువత అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి కూడా కమిటీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, సంఘం పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మైసమ్మ తల్లికి ఆర్ జి త్రీ జీఎం పూజలు



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం పన్నూర్ గ్రామంలోని ఆర్ జి త్రీ జీఎం కార్యాలయం లో మైసమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం జిఎం సుంకర మధుసూదన్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిఎం సుంకర మధుసూదన్ మాట్లాడుతూ, సింగరేణి ప్రైవేట్ వాహన యజమానులు, డ్రైవర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా విధులు నిర్వహించాలని సూచించారు.మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మహేష్, ఎస్ఓటు జిఎం రామ్మోహన్, ఎస్టేట్ అధికారి ఐలయ్య, సివిల్ డీజీఎం రాజేంద్రకుమార్ తో పాటు,సింగరేణి ప్రైవేట్ వాహన యజమానులు, డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సై ని సన్మానించిన స్వర్ణకార సంఘం నాయకులు



మంథని ప్రభాతవార్త :

మంథని పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా నియమితులైన సందీప్ కుమార్ ను ఆదివారం మంథని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఆసిఫాబాద్ నుండి మంథని కి వచ్చిన ఎస్ఐ సందీప్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన స్వర్ణకార సంఘం నాయకులు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల వృత్తి సమస్యల పైన ఎస్సైకి వివరించారు. ఈ కార్యక్రమంలో మంథని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదంపురం విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రంగు శ్రీనివాస్, గౌరవ సలహాదారుడు వెంకట నరసయ్య, కోశాధికారి భాస్కరాచారి, పూసాల బాలాజీ, గుండోజు ప్రవీణ్, సిరికొండ నాగన్న, దేవరకొండ నగేష్, కందుకూరి రామ్మూర్తి, గుండోజు భాస్కర్, సిరికొండ శ్రీనివాస్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.



షార్ట్‌ఫిల్మ్స్ ద్వారా సమాజం మేలు కొలుపు ఉండాలి



మంథని ప్రభాతవార్త:

షార్ట్ ఫిలిమ్స్ ద్వారా సమాజం మేలుకొలుపు లా ఉండాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి అన్నారు. షార్ట్ ఫిల్మ్ మూవీ మేకర్స్ ఫోరం ఆధ్వర్యంలో నంది అవార్డు గ్రహీతల సత్కార సభ ఆదివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో నిర్వహించారు . విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి మాట్లాడుతూ షార్ట్ ఫిల్మ్ తీసేటప్పుడు వ్యాపార ధోరణి కాకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చిత్రాలు రూపొందించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే అంశాలను తెరకెక్కించడమే అసలైన సినిమా లక్ష్యం కావాల న్నారు. తెలంగాణ స్థాయి నంది అవార్డు గ్రహీతలతో పాటు, స్థానిక షార్ట్ ఫిల్మ్ నటీమణి పుష్ప, సుమధుర గాయని జవహరిని ఫోరం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన చలనచిత్ర సెన్సార్ బోర్డు పూర్వ సభ్యులు బోగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ సినిమా అంటే కేవలం వాణిజ్యం కోసమే కాకుండా జనహితం కోసం ప్రయోగాలు చేయాల్సి న అవసరం ఉందన్నారు. యువ దర్శకులు సామాజిక స్పృహతో సినిమాలు తీయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, రైటర్ నారమల్ల కృష్ణ, షార్ట్ ఫిల్మ్ హితులు మంచిడి రవితేజ గౌడ్, ధర్మేందర్ పాల్గొన్నారు.

వైభవంగా మడేలయ్య ఉత్సవ వేడుకలు



మంథని ప్రభాతవార్త:

స్థానిక బొక్కల వాగులో పట్టణంలోని రజకులంతా తమ కులదైవమైన శ్రీ మడేలయ్య స్వామి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. తొలుత రజక వాడ నుంచి భక్తులంతా సామూహిక బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి పట్టణంలోని శ్రీ పెద్ద పోచక్క తల్లిని దర్శించుకొని బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీ కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించారు ఆ తర్వాత బొక్కల వాగులోని శ్రీ మాడేలయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



వర్షాలు సమృద్ధిగా కురవాలని మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ఆదివారం గ్రామస్థులు సంప్రదాయ కప్పతల్లి ఆట నిర్వహించారు. గ్రామంలోని మ[illegible]ళలు, చిన్నారులు భక్తిశ్రద్ధలతో పాల్గొని వరుణదేవుడిని ప్రార్థించారు. కప్పకు పసుపు,కుంకుమలు పెట్టి ఊరేగింపు నిర్వహించారు. గ్రామమంతా తిరుగుతూ వర్షాలు కురవాలని ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. ఎలినినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి పంటలు సమృద్ధిగా పండాలని రైతులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు,రైతులు,యువకులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య సంఘ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండల కేంద్రంలో ఆర్యా వైశ్య సంఘ భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ నుండి తగిన నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సంఘ ప్రతినిధులు వినతిపత్రం ఇచ్చారు. బుగ్గారం మండల ఆర్యా వైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ మండలంలో ఆర్యా వైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. సమాజ వికాసానికి, పేద ప్రజల సేవా కార్యక్రమాలకు తమ సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. అయితే, మండల కేంద్రంలో సామాజిక, సాంస్కృతిక సమావేశాలు మరియు



సేవా కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఒక శాశ్వత సంఘ భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్యా వైశ్యుల చిరకాల కోరిక అయిన భవన నిర్మాణ పనుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వారు మంత్రిని కోరారు.దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించారు. ఆర్యా వైశ్యుల సమస్యలను, భవన ఆవశ్యకతను గుర్తించి, త్వరలోనే భవన నిర్మాణ నిధుల మంజూరుకు తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని సంఘ ప్రతినిధులకు స్పష్టం చేశారు... ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్,మండల ఆర్యా వైశ్య సంఘం అధ్యక్షులు,చెట్ల పవన్ ,ప్రధానకార్యదర్శి,పైడి సత్యనారాయణ,కోశాధికారి,కొత్తపల్లి గంగాధర్ ,మల్యాల శంకర్ ,చెట్ల మహేష్, ఎలగందుల శ్రీకాంత్, పైడి మారుతి,చెట్ల రమేష్, చెట్ల రాజేందర్ సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళ ప్రాణాలు కాపాడిన బ్లూ కోల్ట్స్ సిబ్బంది

గొల్లపల్లి, ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయిన ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడకుండా గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన బ్లూ కోల్ట్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అప్రమత్తత, మానవత్వంతో వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుల్ రవిలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో భర్తతో కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ఓ మహిళ చనిపోతాను అంటూ ఇంటి నుంచి బయటకు



వెళ్లింది. శ్రీరాములపల్లె గ్రామ శివారులోని కాలువ వైపు ఆమె నడుచుకుంటూ వెళ్తుండడాన్ని గమనించిన స్థానికులు వెంటనే డయల్100కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే బ్లూ కోల్ట్స్ హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కానిస్టేబుల్ రవి సంఘటనా స్థలానికి చేరుకుని మహిళతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, మహిళకు తగిన కౌన్సెలింగ్ నిర్వహించి సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవత్వంతో స్పందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది వేగంగా స్పందించి ఒక విలువైన ప్రాణాన్ని కాపాడడం అభినందనీయమని కొనియాడారు. అలాగే, ఆత్మహత్య ఏ సమస్యకూ శాశ్వత పరిష్కారం కాదని, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిడులు ఎదురైనా ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని ప్రజలకు సూచించారు. క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబ సభ్యులకు జీవితాంతం తీరని వేదన మిగులుస్తాయని పేర్కొన్నారు.

వైభవంగా ఆషాఢ మాస బోనాల పండుగ

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కాలభైరవ సహిత అష్టభుజ దుర్గాదేవి ఆలయం లో అమ్మవారికి అలాగే, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యం లో చిల్వాకోడూరు లో పోచమ్మ కు ఆదివారం సామూహిక బోనాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామంలోని వివిధ కూడళ్ల నుంచి డప్పు చప్పుళ్లు, డీజే పాటల నడుమ యువతీ యువకులు నృత్యాలు చేస్తూ సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు.భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు దండిగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఆషాఢ మాసంలో సూర్యుడు దక్షిణాయనంలోకి ప్రవేశించడం, వర్షాకాలం ప్రారంభమయ్యే సమయం కావడంతో ఈ కాలాన్ని ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన మాసంగా పెద్దలు భావిస్తారు. వ్యాధులు, విపత్తులు దరిచేరకుండా గ్రామదేవతలను ప్రసన్నం చేసుకునేందుకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం తెలంగాణలో చిరకాలంగా వస్తున్న ఆనవాయితీ.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు,చిల్వాకోడూర్ మున్నూరు కాపు సంఘం సంభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని... కప్పతల్లి ఆట

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఎండల తీవ్రత, వర్షాల ఆలస్యంతో ఆందోళన చెందుతున్న రైతులు, గ్రామస్తులు వరుణదేవుడు కరుణించాలని కోరుతూ డప్పు చప్పుళ్ళతో గ్రామం లో వీధుల గుండా తిరుగుతూ వర్షాలు కురిపించి దేవుడా అంటూ పాటలు పాడుతూ సంప్రదాయ కప్పతల్లి ఆట నిర్వహించారు. గ్రామ వీధుల్లో కప్పను అలంకరించి, మహిళలు, చిన్నారులు జానపద పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఇళ్ల వద్ద నీళ్లు పోసి, బియ్యం, ధాన్యం, నగదు రూపంలో కానుకలు సమర్పించారు. అనంతరం గ్రామ దేవాలయాలలో నీటితో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు త్వరగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు సిద్ధం చేసుకున్నప్పటికీ వర్షాలు కురవకపోవడంతో ఆందోళన

ధర్మపురి వార్త

వర్షాలు కురువాలని వరుణ యాగం



ధర్మపురి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం వరుణ యాగం నిర్వహించారు. ఉదయం వేళలో ఆలయ అర్చకులు వేద పండితులు శివుడికి సంకల్పం, కలశ గణపతి పూజ, కలశ స్థాపన పూజలు నిర్వహించారు. అలాగే 108 కలశాలతో స్వామివారికి రుద్రాభిషేకం, వరుణ హోమం, పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దేవాలయాన్ని దర్శించుకొని వరుణ యాగంలో పాల్గొని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు కురిసి, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పూజలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.

ధర్మపురి,ప్రభాతవార్త.



ధర్మపురి మున్సిపల్ పరిధిలో గల 12 వార్డ్ లో డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.24 లక్షల నిధులతో ఇట్టి నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చుక్క సంధ్య, చీపిరిశెట్టి రాజేష్, కొమురెల్లి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చెందుతున్నామని ప్రకృతి కరుణించి బారీ వర్షాలు కురవాలని, అన్నదాతల ఆశలు నెరవేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్ల అఖిల అనిల్, ఉపసర్పంచ్ ఎనగందుల శ్రీనివాస్ ,వార్డ్ మెంబర్లు కాంచెట్టి తిరుపతి ,నడిమెట్ల లక్ష్మీ గంగయ్య ,కాసారపు సతీష్, నలవాల లక్ష్మీ పోచమల్లు ,భాగ్య తిరుపతి ,లాస్య శ్రీనివాస్, గుడేటికాపు సంఘం అధ్యక్షులు గడ్డం తిరుపతిరెడ్డి, రంగనాయక స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతిరెడ్డి , గడ్డం రాజిరెడ్డి, వేములవాడ మధు, వేములవాడ మహేందర్ ,సింగారపు గంగయ్య,వివిధ కుల సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలు వేయాలి

- ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సమిష్టిగా మిషన్ మోడ్ లో సూపర్ ఎల్‌నినో ను ఎదుర్కొందాం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై
- గ్రామ గ్రామానా రైతులకు అవగాహన కల్పించాలి
- మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపనున్న సూపర్ ఎల్ నినో పరిస్థితులను సమిష్టిగా ఎదుర్కొని రైతులు, ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని సమన్వయంతో పనిచేస్తేనే ఈ ప్రకృతి సవాలును సమర్థవంతంగా ఎదుర్కోగలమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, ప్రజలు అందరూ ఒక్కటై పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం సూపర్ ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై .. నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్‌లు ..ఆది శ్రీనివాస్, చింతకుంట విజయ రమణారావు స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో కలిసి పాల్గొన్నారు. సమావేశంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, విద్యుత్ సరఫరా, రైతులకు అవగాహన కార్యక్రమాలు, జిల్లాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు, భవిష్యత్ వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో చేపడుతున్న చర్యలను సమావేశంలో వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖల అధికారులకు మంత్రులు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,.. ప్రస్తుత సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలను ఇప్పటికే ప్రారంభించిందన్నారు. గత ఏప్రిల్ నెల నుంచే రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమాలు, గ్రామసభల ద్వారా రైతులకు సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రకృతి పరిస్థితులను ముందుగానే రైతులకు వివరించి నష్టాలను తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.ప్రపంచవ్యాప్తంగా విపత్కర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలపై కూడా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశముందని చెప్పారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదుకాకపోవచ్చని, అందువల్ల ముందస్తు కార్యాచరణతోనే రైతులు, ప్రజలను రక్షించగలమన్నారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం వ్యవసాయ రంగంతో పాటు అన్ని రంగాలపై పడే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏ రిజర్వాయర్ నుంచీ సాగునీటిని విడుదల చేసే పరిస్థితి లేదని, రాబోయే రోజుల్లో తాగునీటి సమస్యలు కూడా తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు ఇప్పటికే అనేక ప్రాంతాల్లో 10 మీటర్ల వరకు తగ్గిపోయాయని, రాష్ట్రంలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా రైతాంగాన్ని అప్రమత్తం చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌చార్జి మంత్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు.తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటి వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలపై ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని ఆదేశించారు.ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు వస్తాయనే ఆశతో రైతులు ఎవరూ వరి నాట్లు వేయడానికి తొందర పడవద్దని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భూగర్భ జలాలపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు పరిస్థితిని బాగా అంచనా వేసుకుని నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగును విరమించి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక సీనియర్ అధికారిని ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి జిల్లాలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రైతులను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి రైతులు, ప్రజలను ఆదుకునే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. విలువైన సూచనలు, సలహాలను ప్రభుత్వానికి అందించి ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు గ్రామ గ్రామాన పర్యటిస్తూ రైతులకు ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆదేశించారు.రాబోయే రోజుల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని సూచించారు.ప్రపంచ దేశాలతో పాటు దేశంలోని అనేక రాష్ట్రాలు కూడా ఇదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న శ్రీధర్ బాబు, వర్షపాతం తగ్గడం, భూగర్భ జలాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతులు, ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. సంక్షోభ నివారణ చర్యలను నిరంతరం కొనసాగిస్తూ, ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రతి చర్యను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులు, ప్రజలను కాపాడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.పంచాయతీ కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, గ్రామ గ్రామాన రైతులకు సూపర్ ఎల్‌నినో ప్రభావం, వాస్తవ పరిస్థితులు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పరిస్థితులను దాచిపెట్టకుండా రైతులకు స్పష్టంగా వివరించి, శాస్త్రీయ సూచనలు అందించాలని పేర్కొన్నారు.ప్రభుత్వం రైతులు, ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సభలు, రైతు వేదికల ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో రైతులను చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా కందుల సాగును ప్రోత్సహించాలని, ప్రస్తుతం మార్కెట్లో కందులకు మంచి డిమాండ్ ఉన్నందన రైతులు ఆ దిశగా ఆలోచిస్తే ఆర్థికంగా లాభపడతారని అన్నారు.మిడ్ మానేరు జలాశయంలో ప్రస్తుతం 7.4 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని పేర్కొన్న ఆయన, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అగ్రహారం, రుద్రారం పంపింగ్ స్టేషన్లలో అదనపు మోటార్లు ఏర్పాటు చేసి స్టాండ్‌బై వ్యవస్థ సిద్ధంగా ఉంచాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ విషయంలో ఇన్‌చార్జి మంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ప్రకృతి విపత్తులు, కరువు పరిస్థితులపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామసభలు, రైతు వేదికల ద్వారా ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యాన్ని వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కుమార్ తదితర ప్రజా ప్రతినిధులు, మేయర్లు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ముత్తారంలో ప్రమాదకరంగా
మారిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- ట్రాన్స్‌ఫార్మర్లు మారెను శత్రువులుగా..
- అధికారులు మారెను ప్రేక్షకులుగా..
- రోడ్డు విస్తరణతో పెరిగిన ముప్పు..
- ప్రయాణికుల గుండెల్లో గుబులు..

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మృత్యుకుహరంగా మారి వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. ముత్తారం పోలీస్ స్టేషన్ నుంచి కాసర్లగడ్డకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు రోడ్డుకు అతి సమీపంలో, ప్రమాదకర స్థితిలో దర్శనమివ్వడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చేపట్టిన రోడ్డు వెడల్పు విస్తరణ పనుల కారణంగా ఈ ట్రాన్స్ ఫార్మర్లు నేరుగా ప్రధాన రహదారి అంచుకే వచ్చాయి.దానికి తోడు రోడ్డు ఎత్తును పెంచుతూ మట్టి పోయడంతో, రోడ్డు స్థాయికి సమానంగా ఈ ట్రాన్స్ ఫార్మర్లు ఉండటం గమనార్హం. నిత్యం ఓడేడు, ముత్తారం ప్రాంతాల నుండి గోదావరిఖని, మంథని వైపుగా వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. పోలీస్ స్టేషన్ పక్కనే, ట్రాన్స్‌కో కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇంతటి ప్రమాదకర పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై స్థానికులు మండిపడుతున్నారు. బైకులు, కార్లు ఏమాత్రం నింత్రణ కోల్పోయినా నేరుగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టే ప్రమాదం ఉందని, రాత్రి వేళల్లో ఇది మరింత ప్రమాదకరంగా మారుతుందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ప్రాణాలు పోయాక స్పందిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ఈ ట్రాన్స్ ఫార్మర్లను సురక్షిత ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.

అల్ఫోర్స్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాల విద్యార్థులు సీబీఎస్ఈ పదో తరగతి సెకండ్ బోర్డు పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారనీ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యా సంస్థలు ప్రారంభం నుండి విద్యా ప్రమాణాల్లో అగ్రగామిగా నిలుస్తూ విజయ పరంపరను కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, చక్కటి ప్రణాళికలతో చదివి, ఉపాధ్యాయులు బోధించిన అంశాలను క్షుణ్ణంగా సాధన చేయడం వల్లే ఈ అపూర్వ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. పరీక్షల్లో పాఠశాల విద్యార్థి కార్తికేయ 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని, అలాగే ఎం.శ్రీహిత 494 మార్కులు, ఏ.స్వర విస్మృతి 492 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని చాటారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ నరేందర్ రెడ్డి, ఈ విజయానికి కృషి చేసిన బోధనా, బోధనేతర సిబ్బందిని,సహకరించిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.